శ్రీ

సుగుణమణి

(ఒక కల్పితనాటకము.)

వల్లూరి బాపిరాజుగారిచే

రచియింపఁబడినది.

ఐదవకూర్పు 2000 ప్రతులు.

రాజమహేంద్రవరము.

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారి

శ్రీ చింతామణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1922.

దీనివెల 10 అణాలు.

ఇందు వచ్చుపాత్రలు.

పురుషులు.

1. కళారత్నము — కథానాయకుడు.
2. చిత్రకేతుడు— శ్రీనగరవాసి, సుగుణమణితండ్రి.
3. శ్యామకేతుడు— చిత్రకేతుని కుమారుడు.
4. చంద్రసేనుడు — కళారత్నమునకు పరిచయుడు.
5. విజయసేనుడు — ఒక మార్గస్థుడు.
6. ఇద్దఱుబ్రాహ్మణులు.

స్త్రీలు.

7. సుగుణమణి—కథానాయిక.
8. కళావతి — చిత్రకేతునిభార్య.
9. చారుమతి, మంజువాణి—సుగుణమణి స్నేహితురాండ్రు,
10. ఒక పరిచారిక.
11. ఇద్దఱుస్త్రీలు.

సుగుణమణి.

:)o(:

ప్రథమాంకము.

రంగము:—శ్రీనగరములోఁ జిత్రకేతుని ప్రమదావనము.

ప్రవేశము:—సుగుణమణి, చారుమతి.

సుగు—

మ. తరుణీ! చూచితె యీలతన్ ద్రుమము సాంద్రంబున్ మహారమ్యమున్
వరపుష్పౌఘసమన్వితం బగుచు దివ్యత్సౌరభోపేతమై
కరముద్వేలగతిన్ విశాలముగఁ బ్రాకన్ జొచ్చెఁ దాఁ గోరు స
త్పురుషన్ జేరిన ప్రోత్పలాక్షి తనకూర్మల్ బంపుచందంబునన్.

చారు—(చిరునగవుతో) చెలీ! యెంతభావగర్భితముగాఁ బలికితివే.

సుగు—నీబోఁటి ప్రౌఢయువతుల కవి భావగర్భితవచనంబులుగాఁ దోఁచును గాఁబోలును?

చారు—ఆహా! యేమినీవు ముగ్ధవలె వచియించుచుంటివి ఎప్పటినుండి యిట్టి ముగ్ధవచనంబులాడ నేర్చుకొంటివమ్మ. మొన్న సుకళారత్న సమాగతసమయంబుననుండియుఁ గాఁబోలు. తెలిసినదలే నీసాభిప్రాయవచనంబులు గట్టిపెట్టు మింక.

సుగు—(కొంచము సిగ్గభినయించుచు) చెలీ! చారుమతీ! దానికేమిగాని సకలసౌభాగ్యసమన్వితం బయి, సంతోషజనకంబయిన యీ చేమంతివనంబును గనుగొంటివా?

మ. వరుసన్ బూర్తిగఁ బూచినట్టి కుసుమవ్రాతంబులు న్గొన్ని, సుం
దరమౌచుండి నగంబు దోఁచిన ప్రసూనశ్రేణులు న్గొన్ని, మో

దరసంబిచ్చెడుఁగుట్మలంబు లొక చెంత న్గొన్ని, చెన్నార, సుం
దరాశాఖాన్వితమైన రమ్యమగు విద్యాశాలను న్బోలెడిన్.

చారు—బాగుగనున్నది. (కొంచెము ముందునడచి) చెలీ! సుగుణమణీ!
ఈవకుళవృక్షంబును జూచితివా? (అప్పుడొక చిన్న గాలివీచుట
చేఁ బుష్పంబులు జలజల రాలుచున్నవి.)

సుగు—(సుఖము నభినయించుచు) ఆహాహా

చ. మన మిట వచ్చునంతటనె మంజుల సాంద్రసుమౌఘవర్షముల్
తనువునఁగూర్చి సౌఖ్యము ముదంబును నిచ్చి, సునంబు దన్పి, పెం
పెనయఁ గరంబు నీవకుళవృక్షము మన్ననజేసి నిల్చెడిన్
గనుగొను మిట్లుగాదె గుణగౌరవము ల్గలవారి నెయ్యముల్.

సుగు—వనితామణీ! ఈనవపుష్పసంతానంబులు గొన్ని తీసికొందమే.
(ఇద్దఱునట్లు చేయుచున్నారు. ఆఘ్రాణించి) ఆహా! ఈకుసుమంబు
లెంత లలితసౌరభ్యంబు లిచ్చునే.

చారు—అదియేగదా వీనియందు గౌరవాధిక్య మింతగా, గలిగియుం
డుటకుఁ గారణము. (ఇద్దఱు నడచుచున్నారు.)

సుగు—(ఒకగులాబిపూవును గోయుచున్నది.)

చారు—(వెనుకకుతిరిగి) రావేమి సుగుణమణీ! (చేరవచ్చి) దానిఁగోయ
లేకపోతివేమి?

సుగు—అందుకొనలేకపోతినే చెలీ! నీకందునేమో చూడుము.

చారు—కొంచెమటులెమ్ము. (కోయుటనభినయించుచు) అబ్బా! నాకును
నందినదికాదే. ఇక్కడిముళ్ళుకొమ్మగ్రుచ్చుకొనునని భయముగా
నున్నది. కాని లేనియెడలఁ గోయుదునునుమా.

సుగు—ఎంతగడుసుదానవే; నాకునుఅద్దేయడ్డమువచ్చినది. లేనియె
డల నేను గోయకుందునా.

చారు—అందుచేత నేగదా సుగుణసంపద్ధురీణుల సాంగత్యము దుర్లభ
మందురు. (చిఱునగవుతో) నే నొకయుపాయమును జెప్పెదను
జేసెదవా? నీచేతిరుమాలునీకొమ్మకుతగిలించుము. కొమ్మక్రిందకు
వంగును. అప్పుడు మన మాపుష్పంబును గోసికొనుటకు సమ
ర్థులమగుదుము.

సుగు—ఆహా! చాలు చాలు నీప్రౌఢవచనంబులు. నీచేతిరుమా లేల
తగిలింపరాదు?

చారు—కార్యార్థినివి నీవుగాని నేనుగాను. అందుచేనీకట్టియుపాయము
చెప్పితిని.

సుగు—నీవటు తొలఁగుము నే నీసారి ప్రయత్నించి తప్పకకోసెదను.
(ప్రియాసపడి కోయుచున్నది.)

చూచితివాకోసితిని.

మ. తరుణార్కాంచితవర్ణము న్గలిగి, విస్తారంబుగా విచ్చి, సుం
దరమై, సద్గుణశోభనం బయి, మహానందంబు గావించి, సు
స్థిరసౌఖ్యాంబుధిఁదేల్చుచు న్గనుల కెంతే మోద మర్పించి, స
చ్చరితు న్బ్రోలిన యీగులాబిఁ బొగడ న్శక్యంబె యెవ్వారికిన్.

చారు—ఆలేగొమ్మలమధ్యను పక్వఫలంబును మెసవుచున్న యాశుక
రాజంబునుగనుంగొనుము. (వ్రేలితో నొకవృక్షమునుజూపును.)

సుగు—ఎక్కడనమ్మ? నాకుదృగ్గోచరము కాలేదు.

చారు—అదిగో నా వ్రేలునకుఁ దిన్నగజూడుము. నీకుగనఁబడును.

సుగు—అదియా! కనుపడినది. కనుపడినది.

చారు—ఆఫలంబును మనమెటులైన సంగ్రహింపవలయును.

సుగు—వద్దు వద్దు అట్టియూహాలుమానుము క్షుద్బాధాపీడితమై ఫలం
బును మెసవుచున్న యాశుకరాజంబుయొక్కయాహారముఁబోఁ

గొట్టి మనము గ్రహించియానందించుట యుత్తమకార్యంబుగాదు రమ్ము పోయికూర్చుండము. చెలియా! సంగీతధ్వనివినవచ్చు చున్నటులున్నది. బాగుగ నాకర్ణింపుము.

చారు—(వినుటనభినయించి) మన చెలి మంజువాణికంఠస్వరముకాదా? ఇటు వచ్చుచున్నటులున్నది.

రాగము:—నాటకురంజి, తాళము:—ఏకతాళము.

మంజు—(తెరలో) మిగులచోద్యముకదా కనుమా సకియా
(ప్రవేశించి) సాంధ్యరాగమిదే హా! కనుమా సకియా
సుమజాలముల్, ప్రాచెనెయందమై
మనమున కిం పొలయ, కనుమా సకియా.
వరుసల్ గట్టి, చనునే, పులుగుల్
కొలకొలగూయుచునే, కనుమా సకియా.
వాతపోతము, హాయిగనిచ్చునే
నవనవసౌరభముల్, కనుమా సకియా.

సుగు—చెలీ! మంజువాణి! చక్కగఁబాడితివి. రమ్మిటు. ఇచ్చటఁజల్ల గాలి నారగించి కొంతతడవయినతరువాత యింట్లకుఁబోదము.

[అందఱును కూర్చున్నారు.]

చారు—సఖీ! నీవింత యాలస్యముగ వచ్చితివేమి?

మంజు.—నీవునన్నుఁబిలచికొనియిచ్చటికిఁదీసికొనిపోవచ్చెదవనియోచించి యాగితిని. నీవెంతవరకును రాకుండుటచే నేను బయలుదేరి యిచ్చటి—కే తెంచితిని.

చారు—నిన్నుఁ బిలువవలెనని మొదట నూహించితినిగానియట్లుచేయ లేకపోతిని. క్షమింపుము.

మంజు—అట్లే. దానికేమిలే. సఖియా! సుగుణమణీ! నిన్నటిసంభాషణ మీదినమున తిరిగి ప్రారంభింతమా?

సుగు—అట్లే. ముఖ్యముగా నారంభింతము.

చారు—బాగుగజ్ఞప్తికిఁ దెచ్చితివి. మంజువాణీ! సుగుణమణీ! తమ పిల్లలవివాహవిషయములోఁ దల్లిదండ్రులు వారి యభిప్రాయంబులఁ బుచ్చుకొనవలయుననినీవు వచించినవాక్యములు మాకంతఁ దృప్తికరములుగా లేవు.

సుగు—మీ రాపలుకుల సత్యము బాగుగఁ గ్రహింపనివారగుటచేఁ దృప్తికరములుగా నుండలేదు. తమయిచ్చవచ్చినవానిఁదీసికొని వచ్చి తమపిల్లలకు వివాహము సేయుటకంటె ఆవిషయములో వారియభిప్రాయంబు దెలిసికొనుట మంచిదికాదా?

మంజు—మంచిదయినను చెడ్డదయినను గాని పిల్లలయభిప్రాయంబు దెలిసికొనుట యనావశ్యకమని నాయభిప్రాయము. అదియునుగాక సాధారణముగ నట్టియాచారము మనజాతులలోఁ గనఁబడదు.

సుగు—ప్రస్తుతకాలములో నశించియున్నదికాని పూర్వకాలములో వివాహంబులట్లే జరుగుచుండెనని వచించుటకు మనగ్రంథరాజంబులే ప్రబలనిదర్శనంబులు.

చారు—ఆగ్రంథంబులలోని స్త్రీపురుషులకును మనకాలములోని స్త్రీపురుషులకును విశేషతారతమ్యము గలదు. వారు విశేషవిద్యావిశారదులు. వారువివాహసమయంబునాటికివివేచనాశక్తిగలిగి భార్యాభర్తలు దామె వలచి గ్రహింప సమర్థులయి యుండెడివారు. ప్రస్తుతమన్ననో యొక్క క్షత్రియకులమందుఁ దక్క నితరజాతులయందు సర్వసామాన్యంబుగఁ జిన్ననాటనే వివా

హంబు లాచరించుటచే నట్టి విజ్ఞానసంపద పిల్లల కబ్బుట దుర్ల
భంబు. అట్టిస్థితియందుఁ దల్లిదండ్రులు వారియభిప్రాయంబుల
వివాహమాచరించు టెట్లుసంభవించును?

సుగు - ఆలోపముగూడఁ దల్లిదండ్రులదేగాని యితరులదిగాదు.

మంజు—నీవు క్షత్రియకులజవుగాన నిట్టియూహను వెల్లడించి యట్లు
లొనరించుట యుత్తమమనియోచించితివి. కాని మావలె విప్ర
కులస్త్రీలైనచో నిట్టియభిప్రాయమును దెలియపఱుచుటకుఁ
బ్రయత్నింపుము.

చారు—బాగుగఁబలికితివి మంజువాణీ. మిక్కిలిచిన్నతనంబుననే వివా
హంబులు సేయుచుండుటచే మేమందరము కొంచె మించు
మించుగా వివాహముయొక్క యర్థమేమియో గ్రహింపఁజాలక
యొకసంతోషజనకమైన కార్యముగా నెంచుకొనుచుంటిమిగాని
దానియందుఁగల లాభములు దెలిసికొనఁజాలకున్నాము.

మంజు—మరియు వివాహమునాటికి విద్యాగంధ మణుమాత్రమైన
నుండకపోవుటచే మేము స్వతంత్రించి మాభర్తలను వలచు
నంతటి సద్వివేకము మాకుండు టెట్లు తటస్థించును. అట్టి సద్వి
వేచనాశక్తి కొంచె మీడువచ్చినంగాని కలుగదుగదా. ఈడు
వచ్చినను గార్యములేదు. విద్యాప్రవేశము గలిగి యనుభవైక
జ్ఞానము కలుగవలయును. ఈరెండుకార్యములు నెరవేరుటకు
మాకులములో జరుగుచున్న యాచారవ్యవహారములు ప్రబలా
టంకములై యున్నవి.

చారు—చెలీ! మంజువాణి పలికిన పలుకులన్నియు సత్యములు. మీ
కులమునందైనను పిల్లలయభిప్రాయంబులు దీసికొనుట యాచా
రముగ లేదని నా యభిప్రాయము.

శ్యామ—విద్యాబుద్ధులునేర్చి జ్ఞానాజ్ఞానవిచక్షణాశక్తిఁ గలిగియున్న యామె యభిప్రాయంబుఁ దీసికొని యామె యిచ్ఛవచ్చినట్లు లొనరించినచో శ్రేయస్కరము.

చిత్ర—నీవు వచించిన మాట నిజమే కాని మనము వివాహము సేయు బాలుఁడైన నామె యిష్టమునకుఁ దగినవాఁ డయ్యె యుండును కాని యితరుఁడై యుండఁడు. కళ్యాణముబిషయం మాత్రము సందేహాస్పదముగా నున్నది.

శ్యామ ఇది మిగుల నాశ్చర్యముగా నున్నది.

మ. కడుబాల్యంబున వానితల్లి పరలోకప్రాప్తిఁ జెందంగ మీ
రలు కారుణ్యమనస్కులై వెరిచి, సంరక్షించి విద్యాసుబు
ద్ధులుఁ జెప్పింప, సుభోన్నతస్థితుల నుద్యోగం బతం డంది, మి
క్కిలి మర్యాదను బొందుచుండె నిఁక శంకింపంగ మీ కేటికిన్.

చిత్ర—నీవు వచించినట్లు లాతఁడు విద్యాధికుఁడై యున్నతస్థితియందుండి మర్యాదను సంపాదించియే యున్నాఁడు. కాని మనస్థితితో నాలోచించి చూచిన నో నాతఁడర్హ్వనరుఁడు కాఁడు. ఎందుచేతనన జిన్ననాటనుండియు మనయింటఁ బెరిగి మనపోష్యవర్గమునందుండి ప్రస్తుత మీస్థితిని బొందియున్నవాఁడు, కులశీలధనౌదార్యస్థితులయందు మనతో సమానుఁడుండవలయును గాని, యితరుఁడర్హ్వుఁడు కాఁడు. ఈతఁడు విద్యనుబట్టి యీప్రస్తుతావస్థను బొందియున్న వాఁడు కాని చిరకాలార్జితమైనగౌరవసంపదలకలవాఁడు కాఁడు ప్రస్తుతస్థితినిబట్టి చూచినను నాతనిగౌరవంబునకు మనగౌరవంబునకును విశేషతారతమ్యము కలదు ఒకవేళ నాత్మబంధువుఁడైన మేనల్లుఁడని యాలోచించి నేనియ్యకొన్నను మీతల్లిమొదలగువారలు మిగులనన్ను నిందింతురు. నీవైనను బాగుగ నాలోచించినచో నిట్టివచనంబులు పలుకవు.

శ్యామ—తమరు పెద్దలగుటచే నుత్తరం బిచ్చుటకు మనంబు వెనుక దీయుచున్నది. అయినను న్యాయవాదిత్వమునం దట్టిభయంబు బొందుట న్యాయముకాదు గాన కొంచెము చెప్పెదనువినుండు విద్యోపార్జితమయిన గౌరవంబుకంటె ధనోపార్జితమైన గౌరవం బెక్కుడుకాదు. అదియునుగాక మనసుగుణమణిమనం బాతని మీఁదఁ దగులువడియున్నట్లు లగుపడుచున్నది. కావున నామె యూహ నెరవేర్చుట యుత్తమంబు.

చిత్ర—అది నిజమేకాని యామెయూహ సహేతుకమైనచో నట్టులొన రింపవచ్చును. ఇంతకును మీతల్లియెంతమాత్ర మిందుల కొడఁ బడదు. ఆమె యిష్టప్రకారము నడచుట శ్రేయోదాయకంబని తోఁచుచున్నది.

శ్యామ—సరే మీ రట్లు చెప్పినచో నే నేమి వచింపనేర్తును.

[కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

చిత్ర—కళారత్నమా! ఇటఁ గూర్చుండుము.

[కళారత్నము కూర్చుండుచున్నాఁడు.]

కళా—ఆర్యా!

మ. విహగంబుల్ తమగ్రుడ్లనొప్పదివి సప్రేమంబున న్విర్లలక్
బహుచిత్రంబుగఁ జేయురీతిఁ బసికూన న్నన్ను మీ రెంతయున్
మహదాత్సుక్యముతోడఁ బెంచి కడు సన్మానంబున న్విద్య జె
ప్పిహృదిన్వృద్ధియొనర్చినారిటులమీప్రేమల్ గనన్ శ్లాఘ్యముల్.

చిత్ర—నీవుబుద్ధిశాలివిగానఁ బ్రయాసమునకోర్చివిద్య నేర్చికొంటివిగాని నేనొనరించిన దేమిమాత్రమయిన లేదు. నీయదృష్టదినంబులు ఫలించినవికాన నీప్రయాసమునకుఁ దగిన బహుమానసంప

ఁయు సంభవించె.

కళా—ఆర్యా! మీరట్లనుట న్యాయముకాదు తమరునాతల్లిపోయిన పిమ్మటఁ జేరదీసి విద్యాబుద్ధులు గరపి యనేకవిధంబులఁ గాపాడి తమంతవానినిగ నొనరించినారు, తమ రట్లాదుకొని నన్నువృద్ధి పరుపక పోయినచో నేనేమిగావలయునో యోచించుఁడు. ప్రస్తుతములో నేనొందిన యున్నతస్థితి యంతయుఁ దమ ప్రేమానుప్రాప్తఫలంబుగాని వేరొకటికాదు.

శ్యామ—బావా! నీవు వచించిన దంతయు నిజమేకాని మాజనకుని యుపకార మంతయు నీశ్రద్ధాభక్తులవలన వన్నెకెక్కినది.

చిత్రి—కళారత్నమా! నీయుద్యోగమునం దేమియు నుపద్రవంబులు లేక సుఖంబుగ నుంటివి గదా!

కళా—తమకరుణాతిరేకంబున నా కెట్టికొదువయును లేదు నాయుద్యోగంబు నా కమితసౌఖ్యదాయకంబై దినదినము తమయుపకార మహత్త్వమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. నాకింతకంటెఁ గావలసిన దేమున్నది?

చిత్రి—కళారత్నమా!

చ. నెరపుము కార్యపద్ధతుల నీతిపథైకరతుండవై, మహా
దరమునఁ జూడు భృత్యుల సతంబు జనాదరణీయకార్యము
ల్జరపు ప్రవర్తనంబు విమలం బగున ట్లొనరింపు మిత్రులన్
సరసత నాదరింపు మది సత్యమునందె వహింపు మెల్లడన్.

శ్యామ—తమ రొనరించిన సదుపదేశవాక్యములప్రకార మీవరకే యీతఁడు నడచుకొనుచున్నవాఁడు. ఈతని ప్రవర్తనాదివిషయములు నిర్దుష్టములని చెప్పుట కేమియు సందియంబు లేదు. మీరుకూడ స్వానుభవమువలన నెఱింగియేయున్నారు. మఱియు నితర బంధుమిత్రపరివారంబు లందఱీతనిసుగుణసంపద కత్యంతానురాగులయి యీతని యభివృద్ధినే సదా కోరుచున్నవారు.

కనుక యీతఁ డన్నివిషయములలో మనకు సహకారియై యుండఁ దగినవాఁడు.

చిత్రి—నీవు చిన్నతనంబునఁ బొందిన కష్టమునకుఁ దగిన ఫలము సంభవించినది. ఇప్పుడు సుఖోపజీవుఁడవై చిరకాలంబు నీయున్నతపదంబునందు నుందువుగాక!

కళా—విశ్వలాంతఃకరణముతోఁ దమరు వచించినవాక్యములు వ్యర్థము లగునా?ఆర్యా! నే నిచ్చట కేగుతెంచి నున్నారుమూడుదినంబు లాయెను. ఇఁక నిలుచుటకు వీలులేదు. కావున రేపటిదినంబునఁ బయలుదేరి పుష్పగిరికిఁ బోవలయునని యోచించుచున్నవాఁడ.

శ్యామ—రేపటిదినంబున నే పోవలయునా బావా.

చిత్ర—ఏమి అంత తొందరపడుచుంటివి. ఇఁకమూడు నాలుగుదివసంబు లాగుటకు వలనుపడదా?

కళా—కార్యాంతరవర్తినై యుండుటచేనాగుటకువలనుపడదనివచించుటకు మిగులచింతనొందుచున్నవాఁడ తమసాన్నిధ్యమునం దెంతకాల మున్నను నాకు సౌఖ్యమే కాని వేఱొకటికాదు. అయినను నే నేమి చేయగలను?

చిత్రి—మంచిది. నీ కున్న కార్యాంతరములకంటె మాయింటనుండుట ముఖ్యముకాదు గనుక నీవు పోవచ్చును. తరచు నీయోగక్షేమములు మాకుఁ దెలియఁబంపుము. మఱియును వీలుచిక్కినప్పుడొకసారి వచ్చి నీసాంగత్యలాభంబు మాకిమ్ము.

కళా—చిత్తము. నాకు తమకంటె నితరులు ముఖ్యు లెవ రున్నారు?

చిత్రి—(నిష్క్రమించు చున్నాఁడు.)

శ్యామ—బావా!అప్పుడేపోయెదవా నీవు వచ్చినట్లే యగుపడలేదోయి నీతో సరిగా ముచ్చటించుటకై నను వీలుచిక్కినదికాదు. ఇఁక రెండుదినంబులయిన నాగుము.

కళా—శ్యామకేతు! ఇచ్చట నిలిచియుండుటకు వలనుపడదని చెప్పి యుంటినికదా. కనుక పోవలయును. వీలయినప్పుడెల్ల సాధ్య మయినంతమట్టుకు వచ్చుచునేయుందును. నీవుచింతఁ బొందనేల?

శ్యామ—నీవు పోయెదవని వినినప్పటియుండియు నామనంబు చింతచే పరితపించు చున్నది. అది యేమిచిత్రమో కాని నీయెడల నా కొకయపరిమితప్రేమాతిరేక మంకురించినది. దానికిఁ గార ణము వచించుట యసాధ్యము.

కళా—మీ కండతికి నాయందుఁ గల భ్రాతృభావమే కారణము.

శ్యామ—మనల నెడతెగనిబంధులతలతోఁబరాత్పరుఁడుగట్టిపెట్టుగాక.

కళా—నేనును అందుకే దైవమును ప్రార్థించుచున్నాఁడ.

శ్యామ—మన మనుకొనిన యట్లు ప్రతిసంగతియు జరుగుట దుర్ల భంబుగదా.

కళా—ఏమి నీవట్లనుచుంటివి?

శ్యామ—ఏమియులేదు సంశయింపనేల? లోకములో సాధారణాంబుగ జరుగుచున్న సంగతి నేను వచించితిని. గాని వేఱొండులేదు.

కళా—మంచిది దానికేమి ఎట్లగునో చూతముకదా మనము లోపలికి పోవుదము రా.

శ్యామ—మంచిది.

(ఇద్దఱును నిష్క్రమించు చున్నారు.)

ప్రమదావనము.

[సుగుణమణి ప్రవేశించుచున్నది.]

సుగు—(నలుదిక్కులను పరికించి చూచి) ఇంకనురాలేదు నేనే ముం దుగ నేతెంచితిని (కొంచెమాలోచించి)ఒకవేళ నాకంటె పూర్వ మే తెంచి యేదిక్కునన్నైన డాగియుండెనేమో (అటునిటుపోయి)

పరికించి చూచెద (వెదకుట నభినయించుచు) ఆహా! అనురాగ
ముతో సరియైనది యీప్రపంచమందు మఱియొకటి లేదుకద.

అనురాగము.

చ. అమితప్రయాశకైన హృదయంబును జొన్పడఁజేయు, నాత్మసౌ
ఖ్యము మదిఁ గోరనీదు లవమైన, స్వబంధులమీఁది మోహపా
శములను ద్రెంపివేయును, నిజంబుగ నొక్కొకవేళలోనఁ బ్రా
ణములఁ బరిత్యజింపఁగ మనంబును జేఁ బురికొల్పు నెంతయున్.

(మరల వెదకుట నభినయించుచున్నది.)

(వేఱొకచోటకరిగి) అక్కడను గానరాకుండెనే. ఒకవేళ నిచ్చటి
కేతంచియుండ లేదేమో! అయినను నలుదిక్కులు చూచెదను
గాక (కొంచెమునడచి)అదిగో ఇచ్చటనున్నటు లగుపడుచున్నది.
పోయి నిలిచెదను. (ముందునకు నడచి) ఆహా! బాగుగ మోస
పోతినే ఏమి! ఈ యాశ్చర్యము.

క. మనమున నొకనిఁ దలంచుచు
ననిశంబును వానిఁ జూచు నభిలాషమునన్
వనటను బొందుచు నుండఁగఁ
గన నయ్యెడు వానిరూపు, గాంచిన వెచటన్.

ఇది సాధారణంబుగ లోకములో నందఱికి ననుభవైక వేద్యమే.
(మరల వెదకుచున్నది.)

[కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

కళా.—(సుగుణమణిని జూడకయే)నాప్రియసఖ యిటకు వచ్చియుండ
లేదు. ఏమి కారణమయి యుండును?

సుగు.—(కళారత్నమువైపు చూచి) ఇదిగో నాప్రియసఖుఁడు వచ్చి
యేదియో యాలోచించుచున్నాఁడు. ఇచ్చటనే యాగియుండి
అతని పల్కులన్నియు నామూలాగ్రంబుగ వినియెదను.

కళా — ఉ. కారణ మేమొ, చెప్పినప్రకారమునన్ జెలి రాక యుండె నె
వ్వారయినన్ గ్రహించినఁ బ్రవాదము పుట్టునటంచు నెంచిరా
నేరక యుండెనో? మఱి వనిస్థలి కల్లన నేగుదెంచి న
న్జేరకి మోసగింప నవనీజచయంబుల చెంత డాఁగెనో?

సుగు — (చిరునగవుతో) ఆహా! నామనోహారిని మనంబు తొందరపాటు
నొందుచున్నది. నేను బోయి యెదుట నిలిచెదను.

[అట్లుల చేయుచున్నది.]

కళా — (సంతోషాంతరంగుఁడై)

చ. కనుఁగొనలేక నిన్ని చటఁ గంది మనంబునఁ గుందుచుంటి నో
వనితరో! నిన్నుఁ జూడ సమభాగము నొందిన ప్రాణకీర్తి నా
మన మిఁక నిశ్చలంబయి సమంచిత నిర్మలభావ మొందె నే
నని వచియించు వాఁడగదు సక్కజములే మనస్నేహజాలముల్.

సుగు — మీకంటె నేనె ముందుగ నేతెంచి మీరెచ్చటనైన డాఁగియుంటి
రేమో యని యోచించుచు వృక్షంబుల చాటున మిమ్మరయు
చుంటిని అంతలో మీ రిందుల కేతెంచితిరి.

కళా — చెలీ! యీవనము పూర్వముకంటె రమ్యతరమై యున్నది
సుమా! కొన్నివృక్షంబులు తరుణప్రాయంబు వహించి సనూతన
పుష్పసంతానంబుల నిచ్చుచున్నవి. ఇదియంతయు ని యవార్య
శ్రద్ధాగరిమవలనఁ గదా వృద్ధిఁ బొందినది. (ముందునకుఁ గొం
చెము నడచి యొక వృక్షమును జూపి)

క. ఈసుమభూజము మనసహ
వాసుని నడిగికొని తెచ్చి పాతినదికదా
యోసుమసమగాత్రి! మిగుల
శాఖిత్వంబొచు నిద్ది రమ్యాంబయ్యెన్.

సుగు — ఆర్యా! మీవచనంబులు నాకుములుకులవలె వినవచ్చుచున్నవి.

కళా — ఏమి? అట్లనుచుంటివి.

సుగు — మీరునన్ను విడిచిపోయెదరన్న విచారమే కాని మీపలుకులయందు నాకాసక్తి లేకున్నది. (ఒకగులాబిపూవును గోసియిచ్చుచున్నది)

కళా — [కండ్ల నద్దికొనుచు]

చ. చెలి! యిటువంటి నీదు నునుచెక్కుల నెప్పుడు ముద్దువెట్టఁగాఁ
గలుగు నటంచు మానస మఖండవిషాదముఁ బొందుచుండెఁ

సుగు — సీ

దళములఁ బోలియుండి ప్రియమందంబగు మీ రదనాంశుకంబు నె
ట్టుల లలయించుచునంచును గడఁగ మదిఁ జింతిలుచుంటి మిత్రమా!

కళా — మనమనుకొనినప్రకారమిచ్చటఁ గలసికొంటిమిగదా. సుగుణమణీ!

సుగు — విషాదభరితమానసంబులతోఁ గలసికొంటిమి గాని సంతోషమావంతయు లేదు.

చ. ప్రతినిమిషంబు మిమ్ముల సపాదముదంబున నే స్మరించుచున్
మతి సకలంబు మీకెక సమర్పణ జేసితి మీరు నట్టులే
సతతము నన్ను మీహృదయసారసమందున నిల్పుఁడంచు నేఁ
గుతుకముతోడఁ గోరియిదిగో బహుమాన మొకండొసంగెదన్.

[స్వల్పచిత్రనిర్మితమైన యొక చేతిరుమాలు నిచ్చుచున్నది.]

కళా — [రుమాలును ముద్దుపెట్టుకొని]

క. ఈలావణ్యవిలాసము
లీలోలరుచు లిటువంటి మృదులత్వంబుల్
మేలగు నీచిత్రిపుఁ బను
లేలా నినుఁ మరువఁ జేయునే? సుగుణమణీ!

సుగు — మరువకుండుటకే గదా దీని మీ కిచ్చితిని.

కళా — దీనిని నీవీయకున్ననునిన్ను మఱపనుగాని నీవు ప్రేమతో నొసం

గిన నీరుమాలు మాత్రము ప్రాణపదంబుగఁ జూచుకొని యెన్నఁడు నెడఁబాయకుందును.

గు — అదియే నాకుఁ గావలసినది.

శా — (దగ్గరకుఁ జేరఁబోయి) సుందరీమణీ! మనమీస్థలము విడిచి యింక పోవుదమా?

ంగు — (దీనాననయై నిలుచుండి యున్నది.)

శా — సుగుణమణీ! ఇంక నిచ్చటఁ దడవుండిన నెగ్గుపుట్టును. కావున ధైర్యమానసంబున నుండుము. నీకంటె నాకును విచార మతిశయించుచు నేయున్నది. కాని మనము చేయునది యేమియును లేదు.

ంగు — నెచ్చెలీ! మీరు బయలు దేరి పోయెద రనిన మాట దలంచుకొనిన గుండె జల్లుమను చున్నది. దాని కేమిగాని మిమ్ముల నొకకోరిక వేడెద, నట్టులఁ జేయుదురుగాక.

ఉ. మీ రిటనుండి పోయి యటుమీఁదట వేగ సురక్షితంబుగాఁ
జేరిన జాబు నంపుడు వచింతు నిజం బటు మీ సమా
చారము విన్న దాక నొకశంక జనించి మనంబునందు నా
హారము నైరమై యరుచి యయ్యెడు, నిద్దుర రాదు మిత్రమా!

శా — ముఖ్యముగా నట్లే చేయుదును.

సుగు — (చేరంజని చిరునగవుతో నాతని హస్తముతోఁ దనహస్తము నుంచుచున్నది.)

శా — మనమింక పోవుదము రమ్ము.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు)

4

DBA000004812TEL

సుగుణమణి

ద్వితీయాంకము.

సుగుణమణిగృహము.

[సుగుణమణి ప్రవేశించుచున్నది.]

సుగు——(ఖిన్నమానసయై) ఆహా! ఎంతటివింత సంభవించెను.

ఉ. ఇంచుక తెల్వి లేక తమరే బహుజ్ఞానప్రసన్నులంచు భా
వించుచుఁ గాంతులన్ మిగుల వేసటఁబెట్టి, సతుల్ వారి సం
చించి, కరంబు నన్యులను జిహ్వల ముంచు లతాంగులెందు జీ
వించిన గార్యమేమి? కడు వేగ గతించినఁ జాల మేలగున్.

(నిట్టూర్పు పుచ్చి) అయ్యో! అవిద్యాపారంగతుని చేమి సున్న యేనా? కలనైన నిట్టిదురవస్థ సంభవించునని మనంబున నించుకైన తలంపనైతిని. అనేకకల్యాణగుణాకరుండగు నామనోహరుండు ఎరుంగనని నిశ్చయంబుగఁ దలంచి యువ్విళ్లూరుచు నాయంతటి భాగ్యవంతురాలీ ధరాతలంబున లేదని విఱ్ఱవీగుచున్న నన్నింతటి విపత్సముద్రమునఁ బడద్రోయ నీకుఁ జెల్లునా? తల్లీ! నాజనకుండు కొంచెమీ విషయంబున నయిష్టుండై యున్నను విశేషముగాఁ బట్టుదల వహించి యున్నవాఁడు కాఁడు గారామునఁ జిన్ననాటనుండియుఁ బెంచి యన్నివిధంబుల నన్ను సంరక్షించుచు నామనోరథంబులీడేర్చుచున్న నీవీసమయంబునఁ గూడ నాముద్దు చెల్లింపరాదా? అమ్మా! నీవెందుచేఁ బట్టుపట్టియుంటివో నాకుఁ గారణంబు బోధపడకున్నది. ఆహాహా! (ఆలోచించి

ఉ. చింతిల నేమికార్య మతిశీఘ్రముగాఁగ నుపాయ మొందఁ గా
వింతము, లేకయున్నఁ బ్రభవించుఁ బ్రమాదము కాన భీతి యొ
క్కింతయు లేక ధైర్యము వహించి ప్రయత్నము లాచరించి యు
క్కాంతుని జెట్టబట్టవలెఁ గా కటుతక్కినఁ జావగా వలెన్.

అహా! యేమంటిని? (ఆలోచించును.)

మ. ఒకచాయన్ జనకుండు దీనికి విరోధోద్యోగముం జేయు, వే
ఱొకప్రక్కన్ జనయిత్రి యాతని కెది వ్యోపాయముం జెప్ప వాం
డ్రెకు నేరీతి విరోధి నాచు నెదురాడ న్నేర్తు నయ్యయ్యో! యి
తికి స్వాతంత్ర్యము లేనిజీవనము కంటెం జావె మేలెయ్యెడున్.

కావున నేనేమిచేయవలయును? ప్రథమమునుండియు నాకోరిక తప్పక నెరవేరునని యూహించి నాయభీష్ట మిప్పు డీడేరకుండునని విని నప్పటినుండియు నామనంబు మిగులఁ బరితపించుచున్నది. ఇప్పు డేమిచేయుదును? తొల్లింటి నామనోహరునిమీఁది యాసవిడచి యిప్పుడు నాజననీజనకు లొసంగు వరునివరింపవలయునా? (దేహము కంపింపఁజేయుచు) ఆహా! ఆమాట తలంచుకొనినమాత్రఁ బుననే దేహము కంపించుచున్నది. ఇఁక నాతని వివాహమాది సౌఖ్యము ననుభవించుటెట్లు? చిన్ననాటనుండియు నత్యంత ప్రేమాతిరేకంబున మెలంగుచు నొక్కపాఠశాలయందు విద్య నభ్యసించి యొక్కగృహమునం దాహారంబుఁ గొనుచు, నాటపాటలయం దైకమత్యముతోఁ గాలంబుఁ గడపిన మే మిద్దఱ మిపు డెట్టుల వేరు కాఁగలము?

ఉ. చిన్నటినాటియాట లతిప్రేమమునన్ భుజియించు చుండుటల్,
తిన్నగఁ బాఠశాల కరుదెంచుట లంత షికారుఁ బోవుటల్,
వన్నియమీరు పాట లతిప్రౌఢతరం బగుమాట లన్ని నా
కన్నులఁ గట్టినట్లు సరిగాఁ గనుపించెడు నిప్పు డక్కటా!

(నిశ్చేష్టురాలై యాశ్చర్యము నభినయించుచున్నది.)

కానీ! దైవముండియే యున్నాఁడు హా! దైవమా! విశేషప్రేమానుబంధ మెచ్చటఁ గలదో యచ్చటనె లెక్కలేని యిక్కట్టులును గల్పించు చున్నావుగదా. నీచరిత్రమహిమలు గనిపెట్టనసాధ్యములు; మనంబునఁ దలంచినట్లు లన్నికోరికలును నెరవేర్పవు గదా అప్పుడు గొన్నిశంకలు జనించుచున్నను నామనోభీష్టము నెరవేరునని నిశ్చయంబుగనమ్మియున్న నన్నిప్పుడు మోసగింప నుద్యుక్తుఁడవై యుంటివిగదా నిన్ననవలసిన పని యేమి?

ఉ. యత్నము లెన్నియేని యెటులైన నొనర్చి వివాహ మాఱి మీ
పత్నిగ నెల్లవారు నను భావనఁ జేయు ముదంబుతోడ మీ
నూత్నసమాగమంబున వినోదములన్ సుఖయింప నోకళా
రత్నమ! యెన్నఁడైనను బరాత్పరుఁ డింక లభింపఁ జేయునా?

ఎవ్వరో వచ్చుచున్నటు లగుపడుచున్నది.

[శ్యామకేతు ప్రవేశించుచున్నాఁడు.]

శ్యామ—అమ్మా! సుగుణమణీ! చింతాక్రాంతురాలవై యుంటివేమి!

సుగు—(దీనాననయై మారుపలుకకయే నిలుచుండి యున్నది.)

శ్యామ—చెల్లెలా! నీమనోదుఃఖమునకుఁ గారణంబుఁ బొడగట్టినది. దీనికై నీ వింతగాఁ జింతిల్ల నేల? నీ వీచింతను వదలి యెప్పటి యట్టుల నుండుము.

సుగు—అన్నయా! నాసంగతి నంతయు నామూలాగ్రంబుగ నెఱింగిన వాఁడవు నీవేకదా! మన తల్లిదండ్రులయినను నీవిషయములో నంతగా నెఱింగియుండలేదు. మొట్టమొదటనుండియు కళారత్నమునందలి నాప్రేమానుబంధమును నాయందాతని యనురాగంబును నీవెఱింగియున్నదే ఇదియునుగాక మాయన్యోన్యానురాగంబులకు నీవుకూడ సహకారివై యీవివాహవిషయంబున బ్రయత్నంబులుఁ జేయుదునని వచియించి యుంటివి.

ఈసంగతు లన్నియు నీవెఱింగియుఁ బ్రస్తుతములో మనకు సంభవించియున్న విపత్తుల నెఱింగియు, నెట్టుల నన్ను చింతను వదలి వేయుమని యడిగితివి ?

శ్యామ—సుగుణమణీ! నీవు చెప్పినసంగతు లన్నియు నిజంబులే అయినను బ్రస్తుతకార్యసందర్భములను బట్టి చూచినచో మన యూహ యణుమాత్రంబయినను నెరవేరదని నే తలంచుచున్నాఁడ. ఎందుచేత ననిన మనతల్లి యీవిషయంబున విశేషమయిన పట్టుదల వహించియుండి నిద్రాహారంబుల గూడ విసర్జించి యొక్కరీతిని పోరాటమున కారంభించినది మనతండ్రియుఁ గూడ నామెపక్షమే వహించి యున్నవాఁడుగాని మనకనుకూలుఁడుగా నుండియుండలేదు. ఇఁకఁ జిన్నవారమైన మనమెన్ని ప్రయత్నము లొనరించినను నిష్ఫలంబులగును గాన వేఱొండు గావు. అదియునుగాక మనము మనతలిదండ్రులఁ గఠినంబుగా నెదరించి వారి మాటలఁ గాదననేరము ఎట్టుల నాలోచించినను జిక్కులే తటస్థించుచున్నవి కాని మరియొకటికాదు. కనుక మనముమనపట్టునువదలివేయుటయుత్తమంబనితోఁచుచున్నది.

సుగు—అన్నయా! స్థితిగతు లన్నియు నెఱింగిన నీవుకూడ నిస్పృహవచనంబులు పలుకుట నాశ్చర్యబుగ నున్నది. ఏదైన యుపాయంబు పన్ని మనయూహలు నెరవేర్పఁ బ్రయత్నింపవలయును గాని యిట్టుల నూరుకొనినచో నే నేమిచేయవలయునో యెఱుంగకున్నదాన నూతనవరు డెవరో నీకుఁ దెలియునా?

శ్యామ—నాకావిషయము నిశ్చయంబుగఁ దెలియలేదు. పూర్వ మొకసారి మనమిద్దఱ మనుకొనినయాతని నే మనతలిదండ్రులు స్థిరపరుప యత్నించు చున్నట్టు లగుపడుచున్నది.

సుగు—అయ్యో! ఎంతటికష్టము ప్రాప్తించెను అన్నయ్యా! నీ వేమియు నుపాయము చెప్పవుకదా! సకలకళాపరిపూర్ణుఁ డగు నాకళత్రమువీఁద ప్రేమానుబంధముఁ దెగకోయవలసిన దేనా! ఆహా! ఎన్నఁ డిట్టి దురవస్థ సంభవించునని యనుకొనియుండలేదు గదా. అయ్యయ్యో! (కన్నీరు విడచుచున్నది.)

శ్యామ—(చేరంజని కన్నీరుఁదుడుచుచు) లమ్మా నాముద్దుచెల్లెలా!

ఉ. కన్నులనీరు కాలువలు గట్టఁగ నెందుల కేడ్చెదమ్మ నీ
కన్నవివేకశాలిను లిఁకఁ గలరమ్మ కళావిహీనవై
యున్న తెరంగుఁ జూడఁగ సహోదరి! యెవ్వరు మెత్తురమ్మ యీ
యన్నశరణ్యుమీఁద నిఁక భారము నుంచగదమ్మ పూనికన్.

సుగు—నీవు వచించుమాట లన్నియు నాకు వినఁబడుటయే లేదు. నీవు నాకీవిషయములోఁ దోడ్పాటుగాకుండిన నేను చేయున దావంతయును లేదు. కనుక సహోదరప్రేమ నాయందుఁ గనుపరుపుము.

శ్యామ—నీ కెన్నఁడును విరోధుఁడనయి యుందునని తలంపకుము. సాధ్యమయినంత వరకు నీమేలునకే యాలోచించుచుందునుగాని వేరొకటికాదు. కాని ప్రస్తుతాంశము మనకు మించినది అయినను నేను సర్వప్రయత్నంబులచేత నీ కనుగుణంబులగు కార్యంబులే చేయుచుంటిని. మనప్రయత్నము లేమగునో చూచెదము. మన మొకసారి మనతల్లిగారిని దర్శింతము వచ్చెదవా?

సుగు—వచ్చెదనుగాని మనలను జూచినతోడనే కాలాగ్నిరుద్రునివలె తీవ్రకోపమును జూపించుచు ఆసమయంబున మన మేదైన నుత్తర మొసంగిన నది యినుమడించును.

శ్యామ—మనము పోయి యామెకుఁ గోపజనకములైన పలుకులను మాటాడనేల? ఆమెస్థితి నంతయుఁ జూచి మన మాసమయంబునకుఁ దగినట్టులే ప్రవర్తింతము,

భగు—మంచిది పోదమురా. (ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

కళావతి గృహము.

[కళావతి ప్రవేశించుచున్నది.]

కళావ—ఇప్పుడు మన మాలోచించుచున్నది మన కన్ని విధంబులఁ దగియున్నది. కాని యొక్క లోపము మాత్రము సంభవించియున్నది. అది యొక లోపముగా నెంచుకొనవలసినది కాదు, కాని మా సుగుణమణి యదియే యెక్కువ లోపముగా నెంచును అయినను భయము లేదు. ఎట్లులయినను మేము వచించిన మాటలు విని యట్లుల నడుచుకొనవలయును గాని ప్రత్యుత్తరము చెప్పనగునా! నాకోమార్తె మానసంబు నేను చిరకాలమునుండియుఁ గనిపెట్టియున్నాను. ఆమె హృదయం బంతయు నా కళారత్నము మీఁదనే లగ్నమయినట్లు లగుపడుచున్నది. ఇంతకును గారణ మాతని విద్యాప్రావీణ్యమే కాని వేరొండు కాదు. ప్రస్తుతములో మేము తెచ్చినవరుని కతఁ డావిద్యావిషయమునందుఁ దక్క మిగిలిన నన్నిటియందును దక్కువవాఁడే; నిజంబుగ విద్యయందు విశేష గౌరవ మున్నను గొన్ని లోపములయందు మాత్రమది సహకారి కానేరదు. నా ప్రాణనాయకుని మనంబింకను దేనియందును నిశ్చయమై యుండలేదు. కాని యీ రెండవ వరునియందే కొంచెము పక్ష మవలంబించినట్లు తోఁచుచున్నది. ఈయుద్దేశ మింకను గొన్ని నివారణవలన బలపరచెదను. అప్పుడు నా మనోహరుండు కూడ నాప్రక్కనే మాటాడును. (ఆలోచించుచున్నది.)

[శ్యామకేతు, సుగుణమణి ప్రవేశించుచున్నారు.]

కళావ—శ్యామకేతు! రమ్మిటు. సుగుణమణీ! యటుకూర్చుండుము.

శ్యామ—అమ్మా! మన సుగుణమణి వివాహమును గురించి యేదైన నిశ్చయమయినదా?

కళావ — మీతండ్రిగారు నీతో నేమియు చెప్పియుండ లేదా?

శ్యామ — నాతో నేమియుఁ జెప్పియుండలేదు.

కళావ — ఇంకను నిశ్చయం బేమియుఁ గాలేదు రెండుమూడు సంబంధము లుండియున్నవి అందులో శ్రేష్ఠమయినదాని నిశ్చయంబు చేసికొనవలయును.

శ్యామ — ఈరెండుమూడుసంబంధములలోఁగళారత్నముండియున్నాఁడా!

కళావ — (కొంచెమాలోచించుచు) లేఁడు లేఁడు. ఇవివేఱుసంబంధములు.

సుగు — (విచారము నభినయించుచున్నది)

శ్యామ — అమ్మా! ప్రస్తుతము మీరాలోచించినవరులు మన కళారత్నమునకంటె నధికులనియేనా యాలోచించుచుంటిరి అట్టియూహల నెప్పుడును మనంబున నిల్పకుఁడు భోగభాగ్యములయందుఁ గొంచెమీవరు లధికులైననునితరవిషయంబులలో నణుమాత్రమును మనకళారత్నంబునకు సాటిరారని దృఢంబుగ నమ్మియుండుఁడు. ఈవచనంబులే మాతండ్రిగారితో నేనొకసారి చెప్పియుంటిని. కాని వారంతిగా నీమాటల పాటిచేసినారుకారు.దీనికంతకును గారణము మీరనియే నేను చెప్పవలసియున్నది.

కళావ — ఈనింద నంతియుఁ నామీఁదనే మోపితివా! నే నిందులో నీవు చెప్పినంత నిందార్హురాలనుగాను మీతండ్రిగారు దీనికి ముఖ్యకారకులు (సుగుణమణిపైపు తిరిగి చిరునగవుతో) అమ్మాయీ! నీయూహ యెట్లులుండునో చెప్పుము?

సుగు — (ఊరకుని యున్నది.)

శ్యామ — చెల్లెలా! ఊరకొనెదవేమి? నీయూహను జెప్పుము.

సుగు — నాయూహ యిపుడు వేరెచెప్పనేల? మీరంద రెఱింగియే యున్నారు. అదియునుగాక నాయూహ మనతల్లిదండ్రుల కిద్దఱకయిష్టమే.

కళావ—అయిష్టమేమి? మేమెల్లపుడును నీసౌఖ్యసంపదలనే కోరియున్న వారము కాని వేఱొండు కాదు. నిన్ను చిన్నతనంబునుండియు నతి గారాబంబునఁ బెంచి క్షేమలాభంబు లరయుచున్న వారముగాన యీవివాహవిషయంబునఁ గూడ నీమేలునకే ప్రయత్నించు చున్నవారము నీమనంబున నిల్పియున్న వరుఁడు కళారత్నమను మాట మేమందఱ మెఱుంగుదుము. అతనికి నిన్నీయుటకు మేమం తగా నిశ్చయించి యుండలేదు. దానికిఁ గారణాంతరము లనేక ములు గలవు బుద్ధిమంతురాలవు నీవాలోచించుకొనినచో నన్ని యు నీకు బోధపడును. నేను విస్తరించి చెప్పనక్కఱలేదు.

సుగు—అమ్మా! మీమాటల కెదురాడుటకు జంకుచున్నను బ్రస్తుతాంశ మునుబట్టి ప్రత్యుత్తర మీయవలసి వచ్చినది. నన్ను బెంచి పెద్ద దానిఁ జేసి విద్యాబుద్ధులు చెప్పించి నాసౌఖ్యానందములనెల్ల పుడుఁ గోరుచు నాయూహల నెరవేర్చుచున్న మీరిపు డీవిషయ ములోఁ గూడ నాయూహ నెందుచే నెరవేర్పరు.

కళావ—సుగుణమణీ! నీవు చిన్నదాన వగుటచే నీకు లోకానుభవ మంతగా లేదు. మాచాటునఁ బెఱిగి కష్టనిష్ఠురములన్న నెట్టివొ యెఱుఁగకున్న దానవుగాన నీవిట్లు వచించుచుంటివి. మే మేకార్య మొనరించినను నీసౌఖ్యమునకే యని యాలోచించుకొనుము. నీకు రవ్వంత కష్టము సంభవించిన మేమోర్వఁగలమా బిడ్డా!

శ్యామ-మనమెల్లపుడు నామె సౌఖ్యమునుగోరుచుండుట సహజము మన సుగుణమణి చెప్పినదానిలో నిజానిజంబుల నాలోచించి గ్రహింప వలయును. మన కళారత్నము మీరుగోరినయంశములలోఁ గొంచె మించుమించుగా నన్నిటిలో సమానుఁడయ్యే యున్నవాఁడు.

కళావ—శ్యామకేతు! నీవును జిన్నవాఁడవు, నీకేమియును దెలియదు. పెద్దలమైమీకుఁదల్లితండ్రులమనియనుకొనుచున్న మాయిష్టము

వచ్చిన ప్రకారము చేయనిమ్ము. మనసుగుణమణి కాపంతయును లోపము రానేరదు. అన్ని విధముల చేతను గొంచెమించుమించు తగినవానినే యేర్పరచి వివాహము చేసెదము ఇంతకును నీవు తొందర నొందుటేల?

శ్యామ—వివాహమాసన్న మగుచుండుటచే తొందరఁ జెందుచుంటిని. లేనియెడల తొందర యెంతమాత్రమును లేదు. నేను చెప్పవలసినమాట యింకొక్కటికలదు ఏదియెట్లుయైనను సరేకాని మన సుగుణమణికోరిక నెరవేర్చుట యుత్తమంబు.

కళావ—దానికేమిగానిమీరుపోయి మీమీపనులు నెరవేర్చుకొనుఁడు. లేనిపోని సంభాషణలు పెద్దవారితో చేయకుఁడు సుగుణమణి! లెమ్ము. (శ్యామకేతు, సుగుణమణి నిష్క్రమించుచున్నారు.)

ఆహా! వీరితో గొప్పయాటంకము సంభవించినదే. వీండ్లనిద్దఱును నొప్పించుట బహుప్రయాసముగఁ దోచుచున్నది.(ఆలోచించి) వీరితో నేమి పనిచేయవలసిన దంతయు నుననచేతిలో నేయున్నది. కదా. నాప్రాణనాయకుఁడుమాత్రము వీరిమాయలలోబడకుండ జేయవలయును. ఎన్ని విధముల చేత నాలోచించినను గళారత్నమున కిచ్చుటకు నామనం బొడఁబడకున్నది. అతనిం జూచిన నదేమిచిత్రమోగాని నాకుఁ గోప మంకురించును. నిజమాలోచించినచో నాతనియందు లోపము లేవియుఁ గానరావు గాని నాకుమాత్ర మాతనియందు మిగుల నయిష్టము కావున నీయంశములో విశేషముగాఁ బట్టుపట్టి నాపంతము నెరవేర్చుకొనవలయును. నాప్రాణనాయకుండును నామాటలఁ గొంచెమామోదించును. అదియునుగాక యాయనగూడ నీయంశములో గొంచెముపరాఙ్ముఖతఁ జెందియే యుండెను. అదినాకుసహకారి

శోకించుచున్నావా? చూతము ఇంకొకసారి కలసికొనినప్పుడు గాఢముగ నీవిషయములో మాటాడెదను. ఈసరికి నేనుబోయెదను.

(నిష్క్రమించుచున్నది)

చిత్రకేతుని గృహములో నొకగది.

(చిత్రకేతు ప్రవేశించుచున్నాఁడు.)

చిత్ర—ఆహా! కూఁతులనుగనిన తల్లిదండ్రులకంటె నీధరాతలఁబునదురదృష్టవంతు లింకొకరు గానరారు. ఎందుచేతనన

చ. తిగినవరుండు చేకదిరిన దాక మనంబున నొక్కచింత సాం
పుగ నటుపైని వారి కతిమోహము లుండునొ మానునో యటంచు
గడువిచార మింక మనచూస్కికి ముద్దులకూఁతు రెంతొ ద
వ్వగునని యెన్నరాని హృదయంబున వేరొకచింత వారికిన్.

ప్రస్తుతము నాస్థితియంతయు నట్లునే యున్నది. ఏమిచేయుదును. మాసుగుణమణివివాహ విషయంబులో నందఱికినిగొంచెమించుమించు వేర్వేరభిప్రాయములు గలిగియున్నవి నాయూహకును నాభార్యయుద్దేశమునకు భేద ముండెను. మాయిద్దఱికంటె భిన్నాభిప్రాయంబును నాకొమార్తె గలిగియుండెను. నాకుమారుఁడు చెల్లెలియభిప్రాయంబులో నేకీభవించియున్నట్టు లగుపడుచున్నది. ఇట్టిదురవస్థలో నేనేమిచేయవలయునో తెలియకున్నది. నాయభిప్రాయము తగ్గించుకొందమనిన నాభార్య నన్ను తిరస్కరించును. ఆమెయుద్దేశమునే నెరవేర్చెదమనిన నాకొమార్తెకు నయిష్టము. నాకొమార్తెయూహాప్రకారము నడచుద మనిన నాభార్య మిక్కిలి కోపగించును. ఇప్పుడు నే నేమిచేయుదును? (ఆలోచించుచు) ఆయావరుల గుణాగుణతారతమ్యమును విచారింతును. మొదట నే నూహించిన వరునిగురించి యాలోచించిచూచినచో నాతనికి విశేషవిద్యాధిక్యత లేదు. భోగభాగ్యము లను

కూలముగా నున్నవి ఇఁక నాభార్యమనంబులోని వరుని జూచి నచో నాతని కణుమాత్రమును విద్య లేదు. ఐశ్వర్యసంపద లఖండముగా నున్నవి. పోనీ! నాకొమార్తెయుద్దేశము పరికించెదను విద్యాసంపదయం దావరుండపరసరస్వతియనియే చెప్పవచ్చును. ధనాద్యైశ్వర్యము లిప్పు డేమియును లేవు. విద్యాధికుండుగాన ముందుముందు విశేషధనవంతుఁడై ప్రఖ్యాతివడయవచ్చును నేను తెచ్చిన వరునకును నాభార్యచూచిన వరునకును విశేషతారతమ్యము లేదు. కావున మేమిద్దఱ మొడంబరుచుకొనవచ్చును కాని నాకొమార్తెమనంబులోని వరునకును మా వరులకును నత్యంతభేద ముండుటచే సమర్థించుకొనఁ జాలము. అసంబంధమైనను నిజంబుగ నాలోచించినచో నుత్కృష్ట మయినదే కాని, కొన్నికొన్ని విషయంబులలో సందేహాస్పద మయియున్నది. ఏమిచేయుటకును దోఁచకున్నది. నాభార్యపట్టుదల యీవిషయములో విశేషముగా నుండెను ఆమె మనోభీష్టము నెరవేర్పకపోయినఁ గష్టంబు లనేకములు నంభవించును.

(ఆలోచించుచున్నాఁడు)

[శ్యామకేతు ప్రవేశించుచున్నాఁడు.]

చిత్ర—శ్యామకేతు! రమ్మిటు. (శ్యామకేతు కూర్చుండుచున్నాఁడు.) కుమారా! ఏమి! నీవేదియో కార్యాంతరమున నేతెంచినట్టు లగుపడుచున్నది.

శ్యామ—కార్యాంతరమేమియును లేదు. ఒకానొకవేళనుండియున్నను మీకుఁ దెలియనిది కాదు.

చి—సరే, నాకు జ్ఞప్తికివచ్చినది. మనసుగుణమణి వివాహాంశములో చెప్పిన దంతసరిగా నుండియుండ లేదని తోఁచుచున్నది.

శ్యామ — ఏమి! మీరట్టు లూహించియున్నారు. కొంచె మాలోచించి
నచో దానిలోని సత్యము మీకే బోధపడును. మీమనంబు
నకుఁ దెలిసియున్నను మాతల్లిగారి బోధనవలన మీమనంబు
కొంచెము మారుత్రోవ పట్టియుండెను. మీరువయోవృద్ధులరు,
సుజ్ఞానసంపన్నులరు, అనుభవైకవేద్యులు. కావున నాడువారి
మాట విని మీయూహను మరల్చుట యుక్తముకాదు. వారు
వచించినదానిలో న్యాయ మున్నయెడల మన మానందముతో
నవలంబింప వచ్చును. మీ రణుమాత్రమును నాలోచింపక
యామె యుద్దేశమునే నెరవేర్పఁ దలంచుట మిగుల నిందార్హం
బని నాయుద్దేశము.

చిత్ర—శ్యామకేతు! ఈవిషయంబున నామనం బింకను నిర్ధారణ చేసి
కొని యుండలేదు ఊరక నన్ను నిందించవలదు.

శ్యామ — మీ రేమియునిర్ధారణచేసికొనకపోయినను సుగుణమణియుద్దే
శముమాత్రము నెరవేర్పకుండుటకు నిశ్చయించుకొనియున్నారు.

చిత్ర—అదియును సందేహాస్పదముగానే యున్నది.

శ్యామ—తమ రీవిషయములో సందేహింపవలదు. తప్పక కళారత్న
మును మనసుగుణమణికి వివాహము సేయుఁడు. అంతకంటె
మీరు తెచ్చిన సంబంధము లుత్కృష్టతరంబులు గావని నాయభి
ప్రాయము. అదియునుగాక మనకురక్తసంబంధుఁడు. చిన్ననాట
నుండియు మనయింటఁ బెఱిగి మన కనుకూలుఁడుగానున్న వాఁడు.
మీరు విద్యాబుద్ధులు చెప్పించి వృద్ధిచేసినందుల కీయుపకారము
కూడఁ జేసిన మీప్రయత్నములు సఫలీకృతములను బొందును.
ఇదియునుగాక యిద్ద[illegible]కము గలదు. మనసుగుణ
మణిమనం [illegible] దత్యంతానురాగంబు లగ్నమై యున్న
[illegible]ది ఆమెయూహ నెరవేర్చుట సర్వోత్కృష్టము.

చిత్ర—నీవు విశేషప్రయాసముతో సుగుణమణిపై వాదించు చుంటివి మీతల్లి కిది యొంతమాత్రమును నిష్టములేదు. నా కింకను నంతగా నిష్టములేదు. అందులకుఁ గారణంబులు నీతో నిదివరకుఁ జెప్పియున్నాను. కనుక నాయుద్దేశము నెరవేరుట నశక్యంబని తోఁచుచున్నది.

శ్యామ—మీరట్లు వచించుచున్నపుడు నే నేమి చెప్పఁగలను. కాని మీ రాలోచించుకొనినచో నీయంశమున ననేకము లయినచిక్కులు సంభవించునని తోఁచుచున్నది. అన్యోన్యానురాగము లేనిదాంపత్య మెన్నడును సౌఖ్యదాయకంబు కానేరదని నమ్ముఁడు. ఆమాటమీర లెఱింగియేయున్నారు. నేను వేరేచెప్పనవసరము లేదు. అన్యోన్యప్రేమాతిరేకంబు లేనిదంపతులు పడుచున్న కష్టంబులు లెక్కలేకయున్నవి. అవి యన్నియు మీ రెఱింగియే యుందురు.

చిత్రి—దాని కేమిలే, కాని కళారత్నమునకొక్కవిద్యాధిక్యతఁదక్క వేరొండు లేదు. దానినిబట్టి మనసుగుణమణి నాతని కిచ్చుట శ్రేయస్కరముగాదు.

శ్యామ—విద్యాధిక్యతకంటె మీరూహించిన యితర యాధిక్యత లన్నియు నెక్కువలనియా యాలోచించుచుంటిరి. ఎన్నడును గావని నాయభిప్రాయము. విద్యనేర్చినవాఁ డెన్నడును జెడిపోవనేరఁడు మీరుకోరినప్రకారము ధనసంపదలున్నవారి కవి కాలవశంబున నశించినచో వారలు బిచ్చ మెత్తుకొనుటకైనఁ బనికి రారు. భాగ్యభోగ్యములుస్థిరంబులని నమ్మకుఁడు. అదియునుగాక విద్య నేర్చినంగాని యాధనమును యుక్తమగురీతిని వ్రయుపరుచుట మొదలయిన సంగతులు తెలియవు. కావున దేనికైన విద్యయే ప్రధానము.

చిత్ర — అవును నీవు వచించినమాట నిజమే. అయినను ప్రస్తుతములో మనస్థితిగతులనుబట్టి యాలోచించినచో సుగుణమణిని కళారత్నమున కిచ్చుట యుక్తముగాఁ దోఁచలేదు.

శ్యామ — మీకు నిష్టములేదుగావున యుక్తముగా నున్నట్లుతోఁచదు. అటుపయిని మాతల్లిగారి పట్టుదల యొకటి విశేషముగా నడ్డుపెట్టుచున్నది. ఇట్టియసందర్భము లన్నియు. సంభవించుచున్నపుడు నామాట లేమి నెరవేరగలవు? ఇంతకును సుగుణమణి ప్రాప్త మెటు లుండునో.

చిత్ర—సుగుణమణి కేమియు లోపములేదు. ఆమె నన్ని విధములచేత సుఖపెట్టుటకే యత్నము సేయుదుముగాని యామె కష్టంబుల కిచ్చగింతుమా?

శ్యామ—మీరు నిజంబుగ నామెసౌఖ్యంబునకే యాలోచించినచోఁ దప్పక యామెను గళారత్నమున కిండు. లేనిచోఁ గష్టంబులు సంభవించునేమోయని భయము పుట్టుచున్నది.

చిత్ర—ఏమియు భయములేదు. ఆమెతో నేనుగలసి మాటాడియామె నొప్పించెదను.

శ్యామ—అటులయినసరే. ఆమెతో మీరుస్వయముగఁ నీవిషయమును మాటాడెదరని వినినంతమాత్రంబున నాకు సంతోషంబు పుట్టుచున్నది. ఏమనని ఆమె తమతో నామెయూహ లన్నియుసమగ్రంబుగా వచించుటకు వీలుండును. అప్పుడు కొంచె నుయ్యాది శ్రేయోదాయకంబై యుండు కావిమీరు కళారత్నముమాట మరువవలదు. ఏరీతినైన మాతల్లిగారితో నీసంగతి మాటాడి యామె మనంబును ద్రిప్పివేయుటకుఁ బ్రయత్నింపుఁడు.

చిత్ర—మీతల్లి యీవిషయములో నెన్ని చెప్పినను వినునట్లు తోఁచుట లేదు.

శ్యామ—మీరు గట్టిగ చెప్పినచో నెందుచే వినకుండును? మీకును నామె యూహయే మనంబున గాఢముగా నాటుకొనియున్నది. కనుక యీసంగతియందుమీయుభయులయభిప్రాయంబులును నేకీభూతములే. నేను సెలవుతీసికొనెదను.

(శ్యామకేతు నిష్క్రమించుచున్నాఁడు.)

చిత్ర—మంచిది ఇంతవరకు సంభవించినదిగదా. శ్యామకేతు చాల దూర మీవిషయంబున జెప్పుటఁ జూచి సుగుణమణి యాతనిని పంపించునట్లు తోఁచుచున్నది. అతఁడు చెప్పిన మాటలయందు గొంచెము సత్యమును గాన్పించుచున్నవి. మఱియొకరీతినాలోచించినచో నట్టిపనిచేయుటకు మనంబు గొంకుచున్నది. ప్రస్తుతములోఁ గళారత్నమునకు భోగభాగ్యములు లేకున్నను నాతని స్థితినిబట్టియాలోచించినచోఁగొద్దికాలంబులోనే విశేషధనవంతు డగునట్లు కనఁబడుచున్నది. అతని ధనమునకు మన మాసింప నేల? మనము విశేషసమర్థులమయి యుంటిమిగాన వివాహ సమయంబునఁ దగురీతిని సత్కరించి ధనసహాయము సేయ వచ్చును. నిజమే ఆసంబంధమే యుక్తముగా నున్నట్టు లగుపడు చున్నది మాసుగుణమణి హృదయం బాతనియందు లగ్నమయి గాఢానురాగంబు వహించి యున్నట్టు నాకుఁ బూర్వమె పొడఁ గట్టి యుండెను. ఆమెయూహ చెల్లించుటయు, నొకయుక్త మార్గమే(ఆలోచించుచు) ఏది చేయుటకును నాభార్యయాటంక మొకటిగలదు. ఆమెనామాటల నెంతమాత్రమీయంశములో లక్ష్యము సేయదు. అది యేమిచిత్రమోగాని కళారత్నమును జూచినతోడనే యొకవిధమయినసహజక్రోధమామె మనంబున జనించును. ఆమె కిట్టిక్రోధమున్నట్టు నేను చిరకాలమునుండియు నెఱింగియుంటినిఅతఁడిచ్చటవిద్యనభ్యసించియున్నంతకాలమును

న్నాతని ననేకము లయినచిక్కులు పెట్టుచునే యుండెను. ఆకష్ట జాలంబుల కన్నిటికి నోరిమిపెట్టి శాంతభావముతో విద్యనేర్చి కొని తనకాలము గడుపుకొని యిప్పుడు విశేషసుఖోపజీవుఁడయి యున్నవాఁడు. నాకుఁ గళారత్నంబువం దనురాగమే కానికొన్ని సంగతులనుబట్టి యాతని కీయుటకు మనంబు వెరచుచుండును. మంచిది, నేనుబోయి నాభార్యతోఁగొంచెము కార్యాలోచనము చేసెదను.

[ఒకపరిచారిక ప్రవేశించుచున్నది]

చిత్ర—(పరిచారికవైపుచూచి) ఏమి?

పరి—చిత్తము. మాయమ్మగారు తమదర్శనంబునిమిత్తము వేచియుండి రని ప్రభువువారితో మనవి చేయుచున్నారు.

చిత్ర—మంచిది ఇదిగో వచ్చెదను. నీవుపొమ్ము.

పరి—చిత్తము. (నిష్క్రమించుచున్నది.)

చిత్ర—సమయమునకే వర్తమానము వచ్చినది. నేనుబోయి యాసంగ తులన్నియు నామూలాగ్రంబుగ మాటాడెదను. ఆమెయు నీయంశములను మాటాడుటకే వర్తమానము పంపియుండ వచ్చును. మంచిది పోయెదనుగదా! అన్నియును దెలియును. (నిష్క్రమించుచున్నాఁడు)

కళావతిగృహము.

[కళావతి ప్రవేశించుచున్నది.]

కళావ—పరిచారిక నామనోహరుండు వచ్చునని చెప్పియున్నది. ఈసారి వివాహపుసంగతు లన్నియు మాటలాడి యేదియో నిశ్చయంబు చేసెదను. ఆలస్య మయినకొలఁది నష్టముగాని వేరొకటి కాదు. పిల్లకు వివాహమునకుఁ దగినవయస్సు వచ్చియున్నది. ఇంక నాలస్యము చేయుట యుక్తము కాదు. ఆయనమానసంబు నాం

దోళనము పడుచున్నట్టు లున్నది. సుగుణమణియూహ యెట్టు లున్నను మాయిద్దఱి యుద్దేశములును సరిపడ లేదు. ఎట్టులయిన నాప్రాణనాథు నొప్పించగలను. ఏమి, యింకను రాలేదు? ఇఁకఁ గొంచెము సేపు వేచియుందును. (ఊరకొనుచున్నది.)

[చిత్రకేతు ప్రవేశించుచున్నాఁడు.]

కళావ—(ఉచితసత్కారంబులనొనర్చి) నాథా! ఈపీఠమునధిష్టింపుఁడు.

చిత్ర—(పీటమీఁదఁగూర్చిండి) ప్రియసఖి! నీ విటు కూర్చుండుము.

కళావ—(కూర్చుండుచున్నది.)

చిత్ర—నీవు నాకు వర్తమానము నంపిన పనియేమి?

కళావ—(చిఱునగవుతో) ఏమియును లేదు. మనసుగుణమణివివాహ విషయ మాలోచించునిమిత్తము వర్తమానముఁ జేసితిని. అంతియె కాని వేఱొండు లేదు.

చిత్ర—మంచిది. సుగుణమణివివాహవిషయమై యనేకాభిప్రాయంబు లున్నవి. ఇంకను నేదియును నిశ్చయింపలేదు.

కళావ—ఇటుల నాలస్యము చేసినందువలన లాభ మేమియు లేదు. త్వరలో నేదియో యొకసంబంధము నిశ్చయించి యుద్వాహము గావించుట యుత్తమమని తోఁచుచున్నది.

చిత్ర—నీవు చెప్పినమాట నిజమే. అయినను వరుం డిఁక నెవ్వరును నేర్పడ కుండుటచే నాలస్యమునది కాని మఱియొకటి కాదు.

కళావ—నేను జెప్పినవరునిగుఱించి మీ రేమి యాలోచించితిరి? ఆసంబంధము మీ కంతగా రుచియుండలేదా?

చిత్ర—నీవు చెప్పినసంబంధమన్ని విధములచేతను త్తమమయినదే కాని విద్యాశూన్య మగుటచేఁ గొంచెము సంశయించుచున్నాను. నేను జెప్పిన పిల్లవానివిషయమయి నీయభిప్రాయ మేమి?

కళావ—మీరు చెప్పిన పిల్లవాఁడు కొంచెము విద్యావంతుఁడు, భోగ భాగ్యము లంతగా లేవు ఎట్టులయినను నేను జూపించిన సంబంధము కంటె నెక్కుడయినది కాదు.

చిత్ర—పోనీ దాని కేమి మన కళారత్నము విషయమై నీయభిప్రాయ మేమి?

కళావ—(కొంచెము నయిష్టము నభినయించుచు నూరుకొని చిరునగవుతో) మీకుఁ గళారత్నము మీఁద మోహము పోయినది కాదుగదా!

చిత్ర—కళారత్న మే మైయుండ సుగుణవంతుల కాతని యందు మోహ ముండ కుండ టెట్లు?

కళావ—(కొంచెము కోపము నభినయించుచు) సరే అట్లయినచో నన్ను నాలోచన నడుగ నేల? మీ రిచ్చవచ్చినయట్టులొనరింపవచ్చును. అటుపయిన నేమి జరుగనున్నదో చూతము గాక!

చిత్ర—ప్రియసఖి నీ వీమాత్రమునకే యలిగి యున్నట్టులగుపడుచుంటివి అట్టి కోపభావంబును మానుము.

కళావ—అలిగి యుండు టేమి? మీరు నా వచనంబులు వినఁదలఁచికొనినచో నాతో మాటాడుఁడు. లేనిచో మన కిద్దఱకును స్నేహము సరి.

(లేచి దూరముగ నిలుచున్నది.)

చిత్ర—(తనలో) ఆహా మించినదే! (ప్రకాశముగా) చెలీ! రమ్మిటు. నీ వీమాత్రంబునకుఁ గోపగింప నేల? (కళావతి యచ్చట నేయున్నది. చిత్రకేతు చేరంజని) సకియా! రమ్ము కూర్చుండుము కోపగింపక నే నడిగిన ప్రశ్న కుత్తర మిమ్ము! (కళావతిని గూర్చుండఁ బెట్టుచున్నాఁడు.)

కళావ--కళారత్నము మాటఁదలపెట్టినచో నాయొడలంతయు నిప్పులురియుచున్నవి. నేను తెచ్చినవరునకు సుగుణమణినిచ్చి పెండ్లి యొనర్పుఁడు

చిత్ర—కళారత్నమునందు నీవేమి లోపముఁ గనిపెట్టితివి, అతఁడు విద్వత్సంపన్నుఁడు. ప్రస్తుతములో ధనవంతుఁడు కాకపోయినను

గొంచెముకాలములో ధనము విశేష మార్జింపఁగలఁడు అతని యొక్క స్థితినిబట్టి యాలోచించినచో నటులఁ బొడగట్టుచున్నది. ప్రస్తుతమం దున్నతోద్యోగమునం దున్నవాఁడు అతనియందు లోపమేమియుఁ గానరాకున్నది.

కళావ—(కోపముతో) మీకుఁ గానరాకుండినఁ గానరాకపోవచ్చును. నాయింటిలో నేనాపూటకింతయన్నముఁ బెట్టినఁ దిని, బట్టలిచ్చిన కట్టుకొని, ద్రవ్యమిచ్చిన చదువుకొని, నావల్ల బాగుపడి తనపొట్ట పోసికొని యేలాగునవో జీవనము సేయుచున్న యాకళారత్నమున కెన్నఁడు నాకూఁతు నిచ్చెదనని తలంపకుఁడు కులంబునకు మనకంటెఁ జాలతక్కువవాఁడు. భాగ్యమునకా మనతో సరిపోల్పనే తగఁడు. మర్యాదకు మనము నిలుచున్నచోట నిలువఁదగఁడు అట్టి కులహీనునకు విద్య యున్నంతమాత్రమున నాకొమార్తె నిచ్చి లోకనిందపాలగుదునా? ఇదియేనా నాతోఁ గార్యాలోచన జేయుట కేతెంచిరి. చాలుఁజాలు.

చిత్ర—(కళావతిభుజముపై చేతినుంచి) సుందరీ! (కళావతి చేతిని దీసి వేయుచున్నది.) మనసుగుణమణి కాతనియందు విశేషానురాగ మున్నటుల తెలియవచ్చినది. కావున నన్యోన్యానురాగంబుగల యాయిరువురును బెండ్లియాడినచో శ్రేయోదాయకం బగును గదా!

కళావ—ఈయన్యోన్యానురాగంబుల కేమిగాని పిమ్మట సంభవించెడు నుపద్రవంబుల నాలోచింపుఁడు.

చిత్ర—నేమి యుపద్రవము సంభవించును?

కళావ—పిన్నయుస్కురాలగుటచే లోకానుభవము లేక స్నేహంబును బట్టి యిప్పుడుగళారత్నమును గోరియున్నది. కాని, ముందునాలోచన చూచినదికాదు. అదియునుగాక శ్యామకేతుగూడనాకు

యుద్దేశముతో నేకీభవించి యామెను భురికొల్పుచున్నాఁడు. పెద్దవారమై యున్నందులకు వాండ్రను మందలించి మంచిత్రోవలో దింపవలయునుగాని యూరకొనుట న్యాయముకాదు. నేనిదియే చెప్పుచున్నాను. మనసుగుణమణిని గళారత్నమున కిచ్చినచో నామీఁదియాస మీరు వదలుకొనుఁడు.

చిత్ర—నీవంతటిసాహసంబు సేయకుము. కళారత్నమున కిచ్చుటమాని వేయుదును.

కళావ—మీ మాటలు నమ్మువా రెవరు? ఇదివరలో నిట్టిపలుకులు చెప్పుచునేయున్నారు. వానిమీఁదియాశనువిడిచియున్న వారుకారు.

చిత్ర—నిజంబుగ నమ్ము. నేను సుగుణమణిని గళారత్నంబున కీయను.

కళావ—ఏదీ ఈ చేతిలో చేతినివేయుఁడు. అప్పుడుమీమాటలునమ్మెదను.

చిత్ర—(కళావతిచేతిలో తనచేతిని వేయుచున్నాఁడు.)

కళావ—(చిరునగవుతో) ఇప్పుడు నామనంబు సంతోషంబునొందినది.

చిత్ర—సంతోషమును బొందితివా? నేనుగళారత్నంబునకిచ్చుటకుదృఢంబుగనిశ్చయించియుండలేదు. నీమానసముగనుఁగొనవలయునని యిట్లుప్రశంస చేసితినిగాని నిజంబుగ నిచ్చెదననుకొంటివా? మన శ్యామకేతుగూడననేకపర్యాయములుగళారత్నంబునకిమ్మనిపోరినను నాతనిమాటలు బెడచెవినిబెట్టితినిగానివినినవాఁడనుగాను.

కళావ—వానిమాయలలోఁ బడుదురనియే నేను సంశయించుచుంటిని.

చిత్ర—వానిమాయలలో నెందుచేఁ బడుదును. ఎవరిమాయలలోఁబడవలయునో వారిమాయలనే పడితిని.

కళావ—(నవ్వి) ఈప్రౌఢవాక్యంబుల కేమి మనము పోవుదము.

చిత్ర—మంచిది. (ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

సుగుణమణి.

తృతీయాంకము.

పుష్పగిరి—కళారత్నముగృహము.

[కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

కళా—ఉ. ఓరుపు జేసి యింతవర కుంటినిగా, యదియేమొ, నేఁడు వి
స్తారము నామనంబున విచారము పుట్టెడు, వార్త లేమియుఁ
జేరక యుంట జేసి యట శ్రీనగరంబుననుండి దాసికిఁ
గారణ మేమి నాకుఁ బొడగట్టక యున్నది యెంత చూచినన్.

ఏమి యీయాశ్చర్యము. నేనుత్తరములు వ్రాయుచున్నను వారుత్తరములు వ్రాయుట మానినారు. పనితొందరవలనగాని మరియేయితరకారణములవలనగాని నామేనమామ యుత్తరములు వ్రాయకపోవచ్చును గాని సుగుణమణిగాని శ్యామకేతుగాని సమాచారములు దెలియఁజేయకుండుట యాశ్చర్యముగానున్నది. ఎట్టియిబ్బందులున్నను నెన్నఁడైన నుత్తరములు వ్రాయమానని సుగుణమణికూడఁ దనక్షేమసమాచారమును వ్రాయకుండుట మిగుల విచారణీయమై యున్నది. (ఆలోచించుచు) కారణ మేమైయుండును.

చ. అలికులవేణి కేను దయ నంపుజవాబులు చేరియుండునా?
కలికిశరీరమందు ససుఖంబుగ నుండునొ? శ్యామకేతుఁడా
చెలియ లొసంగుజాబు లతిశీఘ్రమె నాకడ కంపుచుండునా
యలుక వహించి యుత్తరము లంపుట మేలలితాంగి మానెనా?

వీనిలో నేమైయుండును (బాగుగానాలోచించి) ఒకవేళ నాయుత్తరము లందకుండెనా యనిన దానికిఁగారణము గానరాదు. పోనీ! ఆమె శరీరములో సుఖముగా నుండకుండినయుత్తరము వ్రాయక పోవుటయేమి? ఆసమాచారము ముఖ్యముగ నాకుఁ దెలియ జేయకమానరే. శ్యామకేతుఁడామెయిచ్చెడు నుత్తరములనంపకుండు టేమి? అదియు ననందర్భముగానేయున్నది. నాపయినుగుణమణికిఁ గోపముండుటకుఁ గారణమేమియులేదు. నే నేమియుదప్పిదము చేసియుండలేదు (మరలనాలోచించుచు) ఇవన్నియునహేతుకములుగాఁగాన్పింపలేదు. నే నీదినంబున వారికొక యుత్తరము వ్రాసెదను. దానికైనఁ బ్రత్యుత్తరము రాకుండునా? ఈ యుత్తరము కొంచెము కఠినభావముతో వ్రాసెదను. అప్పుడా కోమలి యేమని జవాబువ్రాయునో చూచెదను. శ్యామకేతునకును నొకయుత్తరమంపెదను. అతఁడేమనిప్రత్యుత్తరమిచ్చునో ఈయుత్తరమునకు మారుజాబువ్రాయకుండెదరా? ఇఁక నప్పుడేమి చేయవలయునో తెలియకున్నది. (సుగుణమణినుద్దేశించి)

ఉ. ఓరమణీలలామ! యిటులుత్తర మీ వొక టంప కుండుటన్
భారము [illegible] మపారవిచారముఁ బొంది యుండె, నిం
పారఁ బరాత్పరుండు మనయందున నిల్చిన నోలతాంగి యె
ట్లోరుపు సేయ నేర్తునో వియోగము జెంద నిమేషమాత్రమున్.

(ఇటునటు జూచుచు) ఎవరో వచ్చుచున్నటు లగుపడుచున్నది.

[చంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కళా—మిత్రమా! మీరిచ్చటి కెప్పు డేగుదెంచిరి?

చంద్ర—నిన్నటి దినంబుననే వచ్చి మిమ్ములఁ గనుఁగొనఁ బ్రయత్నించుచుంటిని నేనీమధ్య శ్రీనగరంబు పోయి యచ్చటఁ గొన్ని కార్య

ములునిర్వర్తించుకొని యింటికిఁ బోవుచు మిమ్ములఁ గలసికొని మాటాడి పోవలయు నని వచ్చితిని.

కళా—(ఆతురతతో) మీరు శ్రీనగరంబునుండి యేతెంచితిరా?

ఉ. సేమమె చిత్రకేతుడు, విశేషసుఖంబె తదీయభార్యకున్
సేమమె యాత్మజుండు పరిశీలనశాలి, మనోహరాంగి క
న్యామణి, న్యాయశీల, సుగుణంబులప్రోవు, తదీయ పుత్రియున్
సేమమె మిత్రశేఖర! వచింపుఁడు నాకొకయక్షరంబులోన్.

చంద్ర—ఆహా! వారందఱును క్షేమముగానే యుండియున్నారు. నేను చిత్రకేతు, శ్యామకేతులను స్వయముగఁ గలసికొని మాటాడి నాను మీరెంతిమాత్రమును వారివిషయమై యలజడి పొందవలదు, అదియునుగాక మీరంతగా నాతురతతో వారి క్షేమలాభంబు లరయుట కంత యవసర ముండునట్టు లగుపడదు.

కళా—ఏమి మిత్రమా! మీరట్లనుచుంటిరి? చిన్ననాటనుండియు నన్నుఁ బెంచి విద్యాబుద్ధులు చెప్పించి తల్లిదండ్రులవలెఁ గాపాడినవారి క్షేమంబుఁ గనుఁగొన కుండుట యనుచితంబుగాదా?

చంద్ర—మీకట్టివిశ్వాసముండుట న్యాయమే అయినను ప్రస్తుతాంశములనుబట్టి చూడ వారంతగా మీయందుఁ బ్రేమాతిరేకంబున నున్నట్టు లగుపడదు.

కళా—చిత్రకేతునకుఁ నాయందు విశేష ప్రేమయే. శ్యామకేతునకత్యంత స్నేహభావము. సుగుణమణి యనురాగంబు వచనాతీతమే. చిత్రకేతునిభార్య యొకతెయె కొంచెము పరాఙ్ముఖభావంబు వహించియున్నది.

చంద్ర—ఆమె పరాఙ్ముఖభావమే యింతవరకుఁ దెచ్చినది.

కళా—ఏమిటిది? ఎంతవరకుఁ దెచ్చినది?

చంద్ర—ఇంకను మీరెఱింగియుండలేదా? సుగుణమణిని మీకుఁగాక

మరియొకరికి వివాహంబుసేయ నిశ్చయించుకొనియున్నారు.
ఇంతకును గారణ మాచిత్రకేతుని భార్యయే.

కళా—(అత్యాతురతతోఁ దడఁబడుచు) ఏ... ఏమిటి, సుగుణామణిని సుగుణమణినిమరియొకరికీయనిశ్చయించుకొంటిరా? నిశ్చయించు కుంటిరా? నిజముగా నిశ్చయించుకుంటిరా? ఏమి ఈయాశ్చర్యము! నేనెన్నడును నిట్టిసంగతిని తలంచుకొనియుండలేదే.

ఉ. మీవచనంబు లింకఁ బ్రియమిత్రమ! నిశ్చయమంచు నెంతునా!

చంద్ర—నిశ్చయముగా నెంచుఁడు.

కళా—యావిమలోజ్వలాంగి నహహా యితరుండు పరిగ్రహించునా?

చంద్ర—నిజమే పరిగ్రహించును.

కళా—యీవిధ మాచరించుట సహేతుక మంచు మదిం దలంచిరా?

చంద్ర—ఆహా సహేతుకమనియే తలంచియుంటిరి.

కళా—భావములోన మీర లొకమారు తలంచి నిజంబుఁ జెప్పుడా.

చంద్ర—ఏమి మీరట్లు సందేహించుచుంటిరి. నేను జెప్పునది యసత్యమనియేనా మీయుద్దేశము. మీ కసత్యము విన్నవించినచో నా కేమి లాభంబు సంభవించును.

కళా—ఏమి యీయాశ్చర్యము. ఇట్టివింతలు సంభవించునని యెన్నడును దలంచి యుండలేదు. ఆహా! దైవకృప యెట్లున్నదో!

(ఆలోచించుచున్నట్లు లభినయించుచున్నాఁడు.)

చంద్ర—మీరట్లు దీర్ఘాలోచన పరులయినగార్యమేమి? మీయూహ సఫలీకృతము గాకపోయెనుగదా! మీరావిషయంబున విశేష చింతాపరులుగావలదు. నేనుతేమతో నొక్కవిషయమై ముచ్చటింప నేతెంచితిని. మీరు సావధానచిత్తులయివినుండు చెప్పెద.

కళా—మీ రేకార్యమునిమిత్తమే తెంచితిరి. అతిత్వరితముగ సెలవిండు

చంద్ర—మీరుసుగుణామణిని బరిగ్రహించుటనిస్పృహులైనది. కావున

కళా—నిస్పృహాయేనా?

చంద్ర—ఇంకను సందియమేమి? మాపినతండ్రిగారికొమార్తెయందగత్తె స్వల్పవిద్యాపరిచితురాలు సుగుణవతి యొకతెగలదు. ఆమెను మీరు పరిగ్రహింపవలయునని ప్రార్థించుచున్నాఁడ. మాపినతండ్రిగారు గూడ తమవిన్నపముగ మనవిచేయుమనిరి.

కళా—(పరితాపము నభినయించుచు) సుగుణమణి దివ్యనామాక్షరంబుల ముందర యింకొకపేరుఁ దలపెట్టిన నాకది వినిపించదు.

చంద్ర—తమరట్లసహ్యాభావమును గనుపరుపవలదు. ఈమెయుఁగూడ నన్ని విషయములలో సుగుణమణికి సమానురాలే?

కళా—సమానురాలయినను సరే యధికురాలయినను సరేనామనంబు మాత్రము మఱియొక కన్యామణియందు నిలుపదు.

ఉ. ఏటికి నట్టిమాట? తగ దీపని నాహృదయంబు జాల నా
నాటికి వృద్ధిఁబొందుచుఁ బెనంగొని యాలలితాంగి మీఁద నే
నాటెను గాన భూతల మునంబున నింకొకరిన్ వరింప, ము
మ్మాటికిఁ జెప్పుచుంటి ననుమానము లేదు, నిజంబు నమ్ముఁడీ!

చంద్ర—ఏమి! పిన్నవయస్కులగుటచే నట్లుల వచించుచుంటిరిగాని కొంచె మాలోచించిన నిట్టిమాటలు పల్కరు. సుగుణమణికిని మాచెల్లెలకును దారతమ్య మంతగాలేదు. కొన్ని యంశములలో మాపిల్లయే యధికురాలు.

కళా—మీమాటలు నాకెంతమాత్రమును రుచింపవు. చిన్ననాట నుండియు నాహృదయంబు సుగుణమణిమీఁద గట్టిగ నాటియుండుటఁ జేసి యిప్పుడు మరల్పఁజాలను. నన్ను మీరీవిషయంబులో శ్రమ నొందింపవలదు.

చంద్ర—మీరట్లు దృఢముగాఁ జెప్పుచున్నప్పుడు నేనేమివక్కాణింపఁ గలను. ఇఁక నేను సెలవు దీసికొందును.

కళా—చిత్తము, (చంద్రసేనుఁడు నిష్క్రమించుచున్నాఁడు.) ఆహా! యెంతకష్టము సంభవించెను, నన్నె కాని యింకొకనిని బెండ్లి యాడనని దృఢనిశ్చయురాలైయున్న నాసుగుణమణి యెట్టు లీకార్యంబున కుద్యమించెనో.

మ. అకటా! యేమితలంచువాఁడ గరంమన్యాయంబు ప్్రాప్తించె,
నింతికిదూరం బగుచున్ధరింపగలనా దేహంబునన్ ప్రాణముల్

(సుగుణమణి నుద్దేశించి)

సకియా! ముద్దులగుమ్మ భోగవతి నాసౌభాగ్యమా! యెట్టు లీ
విఁక నాభర్తను బొంది సంతతము సంతృప్తిన్వినోదింతువే.

ఇంత కొద్దికాలములో చిట్లు మాఱిపోవుటకుఁ గారణమేమి? (ఆలోచించుచు) ఇదియంతయుఁ గళావతి చేసినదిగాని మరియొకటి కాదని నేను నమ్మెదను. ఆమెకు నాయం దయిష్ట ముండుట సుప్రసిద్ధము. కావున నీయంశములో నామెయాటంకమే కాని మరియొకటికాదు, (మరలనాలోచించుచు) ఈతఁడు చెప్పిన మాటలు నమ్మదగునా? ఈతఁ డిట్టిమాట పుట్టించి నామనంబు వ్యాకులపెట్టిన నేమికార్యము? నాకేమినిశ్చయించుకొనుటకును దెలియకున్నది మంచిది.

ఉ. ఈవచనంబులందు నిజ మేమయినం గలదా? యితండు సం
భావితమూర్తి చూడఁగ నబద్ధము లాడునె? వేగిరింప కే
నీవిషయంబునందు నొకయించుక తాలిమి జేయ శ్రేష్ఠమౌఁ
గావున దీనిసత్యమునకై యొకకొంచెము వేచియుండెదన్.

(నిష్క్రమించుచున్నాడు.)

శ్రీనగరము—చిత్రకేతునిగృహము.

[చిత్రకేతుడు, శ్యామకేతుఁడు, కళావతిసుగుణమణిప్రవేశించుచున్నారు]

చిత్ర—సుగుణమణీ! ఇటురమ్ము.

శ్యా. తనయా! యిన్నిదినంబు లిట్లరిగె నుద్వాహప్రస్తావనింగావమిన్
మనపుణ్యంబున సుందరాంగుఁ డొకసన్మాన్యుండు ప్రాప్తించె,నా
తని నుద్వాహము నీకుఁ జేయ మని నుత్సాహంబు బుట్టెన్, విలం
బన మీపట్లను జేయఁగావలదు ప్రేమన్ జెప్పుమా నీమదిన్.

సుగు — (ఊరకున్నది.)

కళావ — అమ్మా! మీతండ్రిగారి ప్రశ్న కుత్తరము జెప్పుము.

చిత్ర — నీవు భయపడ నేల! ఇచ్చట నున్నవారందఱును మనవారలే నీ వనుమానింపక నీయూహఁ జెప్పుము.

శ్యామ — అనుమానింప నేల చెల్లెలా?

సుగు — మ. అనుమానింపక మీ కొనర్తు నొకదివ్యంబైన విజ్ఞాపనం
బు, నన్నన్ నామది నిల్చి కట్టికరుణాంభోరాసికిన్ బెండ్లి సే
సి,నయంబారసుఖాబ్ధిఁ దేల్చుఁడికఁ నాచేతోంబుజాతంబుమిం
చినసంతోషము బొందు,నియ్యదియె నే చెప్పన్ విలోకించితిన్.

చిత్ర — నీమనంబులోని ప్రియుం డెవండు?

కళావ — కళారత్నముదప్ప మరియెవ్వరు?

చిత్ర — అతఁడే నా నీమనంబున నిల్చియున్న ప్రియుండు.

సుగు — (కొంచెము సిగ్గు నభినయించుచున్నది.

శ్యామ — అతఁడే, ఇది యందఱెఱిఁగినదే. దీని కింత శంక యేల?

కళావ — అమ్మా! సుగుణమణీ! మేము సంపాదించిన వరునకును గళా రత్నంబునకును విశేషతారతమ్యము కలదు.

చిత్ర — అవును మీయమ్మ వచించిన వాక్యము నిజము. అతనికినీతనికిని విశేషభేదంబు గలదు. ఈవరుం డెవరో నీకుఁ దెలియునా?

కళావ — తెలియును నేను జెప్పియుంటిని

చిత్ర — ఇద్దఱితారతమ్యంబులు నీవే గ్రహింపఁగలవు. వినుము.

మ. చారుసువర్ణమూర్తి, బలశాలి మహాఘనశాలి, సంతతో
దారుఁడునైన నొక్కని ముదంబునఁ బెండిలియాడ కింక సా
ధారణు విద్య నేర్చె వని తద్దయుఁ, గోరి వరించు టేల? బం
గారపుగత్తి యున్నదని కాంతరొ! కుత్తుకఁ గోసికొందురే.

సుగు—ఉ. చారుసువర్ణమూర్తి బలశాలి, మహాధనశాలి, సంతతో
దారుఁడునైన నేమి? పరతత్త్వవిచారుఁడు నీతిశాస్త్రవి
స్తారుఁడుబుద్ధిమంతుఁడుప్రశాంతుఁడుదాంతుఁడుగాకయున్నమం
దారము జూతురే కడు ఘనం బగునట్టిగులాబిముందరన్.

కళావ—చాలు,నీవిద్యాప్రవీణ్యమంతయునిచ్చట నేచూపించవలయునా?

శ్యామ—అమ్మా నీవు శాంతింపుము.

చిత్ర — సుగుణమణీ నీవు చిన్నదానవు మేముచెప్పినట్లు విని నడచు
కొనుము. మమ్ముల నగౌరవపరపకుము.

మ. వినుమా ముద్దులబిడ్డ! నీ విటుల నిర్భీతిన్ వచింపంగ నే
మని జెప్పంగలవారమమ్మ మఱి నీ వత్యంత మౌర్ఖ్యంబు జే
సిన నీమానస మింకఁ ద్రిప్ప వశమే చెల్వొంద నిన్నెంచి వి
ద్యను జెప్పించినదాని కీఫలము లాహా! చూడ యత్నించితే.

సుగు—ఉ. సర్వసుఖంబుల న్నెనుపఁ జాలినదానికి నేకృతజ్ఞతా
పూర్వకవందనంబులఁ బవిత్రమనంబున నాచరింతు నీ
యుర్వి సమస్తసౌఖ్యముల నొందఁగ వానివరించి యున్న న
న్నోర్వఁగలేక మీరు కఠినోక్తుల నిట్లు వచింప న్యాయమే?

కళావ—ఇందులోఁ గఠినవచనంబు లేమి గలవు. నీ కయిష్టములయిన
వాక్యము లన్నియు నీకుఁ గఠినముగానేయుండును. అందులకు
మే మేమి చేయుదుము.

చిత్ర—(కళావతివైపుతిరిగి) నీవు తొందరఁ జెందకుము. ఆమెవచించు
పలుకు లన్నిటికిఁ గోపమువహింపకుము. ఆపలుకులన్నియువిను.

కళావ—మీరుఁ గూడ నాసుగుణమణియందే పక్షము.

శ్యామ—అమ్మా! న్యాయ మెటులుండిన నట్లు తిరగవలయునుగదా.

చిత్రి—(సుగుణమణిని జూచి)

మ. అతిసౌందర్యవిలాసవైభవము, శౌర్యాటోపగాంభీర్యము
న్నతసౌభాగ్యపదంబు బో విడచి వెంటన్ నీదుడెందంబు వి
శ్రుతవిద్యాగరిమంబు గోరెఁ దరుణీ చూడంగ నాశ్చర్యమీ
గతి నీ కెవ్వరు బోధ సేసి రిది యగ్రాహ్యంబు భావింపఁగన్.

సుగు—చ. ఎవరును బోధ సేసి వచియించినసంగతి గాదు నాకతో
చెవినయి మొప్ప నామది వశీకృత మౌచు సువిద్యచేత రూ
పవిభవశౌర్యముల్ విడచె, బాగుగ వెన్నెలగాయఁ జందురున్.
దివి బరికింతురి గాని తమిదీరగఁ జుక్కల నింకఁ జూతురే.

శ్యామ — (చిరునగవు గనపరచుచున్నాఁడు.)

చిత్రి—సుగుణమణీ! నీవు విశేషవిద్యావంతురాలవనియెఱుంగుదును.

కళావ—ఆవిద్యయే యిప్పుడు ప్రాణకంటకమయియున్నది.

సుగు—అమ్మా నీ వంతగా విసవనేల?

చిత్ర—మేముసంపాదించిన వరునకును గళారత్నమునకును నేయంశ
ములోఁ దారతమ్యము గలదో కనిపెట్టితివా? నీసౌఖ్యమునకే
యాలోచించి యిట్టిభాగ్యవంతునిఁ దెచ్చి నీకువివాహము సేయ
నిశ్చయించుకొంటిమి.

చ! గురుతరభోగభాగ్యములకున్ వెలియై, పడరానిపాట్లు ని
ష్ఠురగతిఁ బొందుచుండి, పటుశోకములోన మునింగ నేల? వి
స్తరము సుఖంబు లొంది ప్రమదంబున నుండుమిత్తమీవు స
త్వరముగ మానసంబు వెడబాపుము నీప్రియునుండియిత్తరిన్.

సుగు—చ. ఘనతరభోగభాగ్యములఁ గాంచునిమిత్తమె నామనంబువే
గను వరలించి నాప్రియు సఖుండకళానిధిఁ బాయు టెట్లు? తా

విన్న గుణమణింబునుండి మరి వేరొనరింపఁ దలంచి యించుకే
వన్ను దలపోసిచూడక మనంబున నిట్లు వచింప న్యాయమే?

కళావ — మనంబున విశేషముగ నాలోచించి చేసినపనియే యిది.

శ్యామ — అటులొనరించినకార్యము నాకుఁ దోఁచదు. మీరుబాగుగ నాలోచించినచో సుగుణమణి యుద్దేశమునే నెరవేర్తురు.

చిత్ర — శ్యామకేతు! నీకంటెఁ దెలివితక్కువవారమనియూహించితివా? లేనిపోని యిట్టి యసందర్భప్రసంగములఁ జేయకుము.

కళావ — శ్యామకేతువలననే సుగుణమణియుఁ జెడిపోవుటకుఁ గారణం బయ్యె.

సుగు — అమ్మా! ఇట్టినిరాపనింద నాతనిమీఁద నెందుచే మోపెదరు? ఏదియైనను నన్ననుఁడు. కానినిష్కారణమాతని నిందింపకుఁడు.

చిత్ర — మీ రిద్దఱును నొక్కటియే. అత్డేమిచిత్రమోగాని మీకిద్దఱకొక విధమయిన యనురాగ మాకళారత్నమునందుఁ గలిగియున్నది. అతఁ డేవిషయంబులో మనకు సరిపోల్పఁబడఁడు. మీకట్టిప్రేమ యాతనియం దుండుటకుఁ గారణమేమియుఁ దోఁచకున్నది. కులశీలధనౌదార్యములయందు నాకళారత్నము మనకంటెఁ జాల తక్కువవాఁడు.

ఉ. ఓరమణీ! విను మహోన్నతసత్కులజాతుఁ డీమహా
ధీరుఁడు వీనిమాని యొకదీనకులోద్భవుఁ జెట్టఁబట్టి శృం
గార విలాస సౌఖ్యములఁ గాంచెద నంచు వచించె దీవు ని
ష్కారణ మెందుచేత మనగౌరవ మిట్లు తృణీకరించెదే.

సుగు — ఉ. ఆతఁడు గౌరవంబు లవమైనను బోదు ప్రసిద్ధవంశ వి
స్తారుఁడుగాక యుండినను దక్కువయానె సువిద్యయుండఁగా
తారతమ్యములోన నొడికంబుగ బుట్టుననుచు మత్యమున్
గోరక యూరకుండుదురె జనుల్ మఱిఁ బొల్తురుగానికూరిమిన్.

చిత్ర—(తనలో) ఆహా! మించుచున్నదె. (ప్రకాశముగ) సుగుణమణీ నీవుక్రమక్రమంబు నీప్రసంగము నెచ్చించుచుంటివిగానితగ్గించుచున్నటు లగుపడదు.

సుగు—మీరట్లు దలంచుచుంటిరి కాని నే పచియించు పల్కులలోని నిజం బారయుచున్నవారుగారు మీకునుమాయమ్మకును, నీవిష యంబున నాయందుఁ గోపభావ మున్నట్లు తోఁచుచున్నది.

కళావ—మేము చెప్పినచొప్పున వినకుండినయెడలఁగోపభావముండదా?

శ్యామ—మీరుచెప్పినట్లువినకేమి? అందులో న్యాయముండినయెడల ఆమెమానసం బాకళారత్నముమీఁదలగ్నమయియున్నదనియు నాతనిఁదక్క వేరొక్కనివివాహము జేసికొననినియుఁజెప్పుచుండి నపుడు మీరేల యామెమాటల విశ్వసింపరాదు?

చిత్ర—నీ వూరకొనుము. విశేషజ్ఞానవంతుఁడవని నే నెఱుంగుదు. సుగుణమణీ!

ఉ. మావచనంబుల న్వినిక్రమంబుగ, మే మొనరించువ్వాని సం
భావన జేసి శీఘ్రమె వివాహము జేసుక, సౌఖ్యవార్ధి నెం
తో విలసిల్లుచుండఁ బరితోషముతో నినుఁ జూడఁ గోరి మా
భావము లింక బొంగెడు నభంగతరంగపరంపరాకృతిన్.

సుగు—ఉ. నామన మింక నాతనిమనంబున నైక్యము జెందకుండినన్
బ్రేమ దలిర్ప వానిని వరించి కరంబు, వివాహమాడి యు
ద్దామసుఖాబ్ధి మిమ్ముల ముదంబునఁ దేల్చుటయెట్లు పుష్పముల్
దామముగాఁగఁ గూర్చినఁగదా ప్రమదం బొనరించు గండ్లకున్.

చిత్ర—ఏమిటిది? నీవుచెప్పిన కొలఁది పెచ్చు పెరుగుచున్న దానవు.

కళావ—ఇది యంతయు విద్యాప్రావీణ్యము వలన సంభవించినదే. ఈయుపరసరస్వతికిని యాయుపరబ్రహ్మమైనఁ గళారత్నముచకు నిందుచేతనే యన్యోన్యానురాగ మంకురించి వృద్ధిపొందినది

శ్యామ—సమానమనోవిలాసము గలవారికిఁదప్ప నితరులకు సాంగత్య మెట్లుగలుగును?

చిత్ర — చాలుఁజాలు మీతార్కికవాదంబులు,

శ్యామ—మీరట్లసహ్య భావంబును గనుపరుపకుఁడు సత్య మారసి మాటలాడుఁడు,

సుగు—అన్నయ్యా! నీవూరకొనుము నానిమిత్తము నీవెందుచే నిష్ఠురోక్తులపాలగుదువు.

చిత్ర—(తనలో ఇంతవరకును జూచితిని ఏమియు మనంబు దిరిగినట్టులు కనుపించలేదు. ఇంకొకకారణము చెప్పెదను దీని కేమనునో చూచెద (ప్రకాశముగా)

ఉ. నీపలు కాలకించి తరుణీమణి! నీమదిఁ గోరినట్టి వి
ద్యాపరతంత్రు కిచ్చిన నతండు విదేశనివాసుఁ డౌట నీ
జూపఁడు సారెసారెకు మనోభ్రమ దీరఁగ నంత నీకునా
మాపయిఁ గూర్మి తగ్గ ననుమానము లేదు నిజంబు పల్కితిన్.

సుగు—చ. హరహర! యెంతమాట యిటులాడుదురే నను బెద్దజేసి వి
స్తరముగ విద్యనేర్పి సతతంబును గాచుచునున్న మీపయిన్
మురిపెము తగ్గునే? యగరుపుల్లను దూరమునందు నుంచినన్
బరిమళ మేర్పడంగఁ గడుబంధుర మయ్యెడుగాని తగ్గునే?

శ్యామ—(నవ్వుచున్నాడు.)

చిత్ర—[ఆశ్చర్యభావము నభినయించుచుఁ దనలో] ఏమియు క్షిప్రయుక్త లధికములగుచున్నవి. [ప్రకాశముగా] సుగుణమణీ! నిన్ను జూచిన నాకు గోపమెక్కువగుచున్నది. నిష్కారణముగ నాకోపానలంబున కగ్గలంబుగాకుము, నేను చెప్పినచొప్పున విను.

ఉ. నాపలు కాలకింపక యనాదరణం బొనరించి తేని ని
క్షేపము లైనసౌఖ్యములఁ జెందక బాధలఁ బొందెదీవు, కా

నీ! పగవారిమాటవలె నీ కిపు డేమి రుచింపకుండు నం
తాపము బొందినప్పుడయ దార్థము బోధపడున్ గ్రమంబునన్,

సుగు—ఉ. మిమ్మునతిక్రమించియటుమీఁదటనా ప్రియుబెండ్లియాడదుః
ఖమ్ములు సంభవించు ననిగాఁ దమరంటిరి మానసంబు లే
కమ్ములు గానిచో మిగులఁగష్టములౌను సుఖంబులెల్ల భా
వమ్ములు నొక్కటైనతరి బాధలెసౌఖ్యములై కనంబడున్.

స్యామ—వింటిరా యీమెపల్కు, అందులో నెంత సత్యమున్నదో గ్రహించితిరా?

కళాన—అవియన్నియు మీకే తెలియును గాని మా కెంతమాత్రం బును బోధపడవు.

చిత్ర—శ్యామకేతు! నిన్నన్నివిధంబులు మందలించినను నూరకోన వేమి సుగుణమణికీ యింతివరకును జెప్పవలసినరీతిని జెప్పియుంటిమి నీవికమీఁద నేమి సంభవించునో యాలోచించుకొని ముందు ప్రయత్నములయం దుండుము. ఇట్టి వృథావచనంబుల వలన నేమియుఁ గార్యము లేదు. నీ వెంత చెప్పినను వినకున్న దానవు.

కళాన—ఎందుకు వినును.

చిత్ర—మ. పలుమారిట్టుల బోధచేసినను నీపంతంబె నెగ్గింప నూ
హలు జూపించుచు నున్నదానవుగదా యుద్యోగి కేమందు నీ
వల వానిన్ వరియించి యెంతయు వివాహంబాడి కష్టంబులన్
బడగానేల తలంచిచూడ నది భామా స్వర్గమా మోక్షమా?

సుగు—చ. మన సెవనిన్ వరించి కడుమైత్రి వహించునో వానినుండి వ
చ్చిన బలుబాములే వినుఁడు చెప్పెదస్వర్గమె మోక్షమే సుఁడీ
యినకిరణంబు లెంతయు సహించవని వేఁడిమిఁ గల్గియున్నవై
నను సతతంబు బంకజగణంబులు వానినె కోరుచుండవే.

శ్యామ — [చిరునగవు జూపుచున్నాఁడు.]

కళావ — [భర్తవైపుతిరిగి] ఇఁకఁ గార్యమిమించినది. మీబోధనలవలన నేమియుఁ గార్యము లేదు. నేనీమాట మొదట నే చెప్పియుంటిని. వివాహకార్యంబులలో మనయిష్టమువచ్చినట్టు జేయవలయును గాని పెద్దవారలయిష్టప్రకారము నడచెదమన్న కుదరదు నా

చిత్ర — (భార్యతో) ఇఁక నేమి చేయవలయును.

కళావ — అది మీ రెఱుంగరా?

చిత్ర — (కన్నులెఱ్ఱజేసి)

ఉ. నీపరివారు పెద్దల గణించి చరింపఁగ నీకు నింత వ్య
త్యాసపుమాట లేల యిఁకనైన వివేచనబుద్ధి లేప యీ
రా ముఖయింపుదానను టు యింపరిదేనిఁగూడి, మంచి దిం
కేసిగుణంబ మొన్న జనియించిన పిల్లవు నీకు దుర్మతీ!.

(కోపముతో) సుగుణమణీ! నీవు మస్ముల వృథా ప్రయాసము నెట్టు చుంటివి. ఇంతవఱ కోరుపు జేసితిని[illegible] ఇఁక నోర్చుటగష్టము. నీయిష్టప్రకారము చేయుట గిల్హైనఁ దటస్థించదని దృఢముగా నమ్ముము.

సుగు — [illegible] నాత్రోవ నేను [illegible] ముకొందును. మీ రెంత చెప్పి నను నామాటలు వినవారు కారు.

చిత్ర — (కన్నులెఱ్ఱజేసి) ఏమి! నీమాటలు మేము వినవలయుగా.

ఉ. ఓసి దురాత్మురాల విననొల్లక మావచనంబు లింత యా
యాసముఁబెట్టెదేల లవమైనను నీ కిఁక బుద్ధిలేప, కా
నీ సుఖయింతుగాని మరి నీవు వరించినవానిఁ గూడి నా
మీసము గాదుసుమ్మిది నిమేషములో నిను నోంపకుండినన్

సుగు — చ. అలఘుతరప్రభావ సుగుణాపన! కారుణికాగ్రగణ్య యి
ట్టులఁ బరుషోక్తు లాడుచుఁ గఠోరతరంబుగఁ గోపగించి స

న్నలమటఁ బెట్టనేల? యెటులైననునా మొరలాలకించి యీ
పలుకుల న్యాయమారసికృపామతి న న్దరి జేర్పవే వెసన్.

చిత్ర—(కోపోద్రేకముతో) మంచిది మంచిది. దరిజేర్చెదను. నీవు మామాటలనింతయు లక్ష్యపెట్టితివిగదా. ఛీ! పరమదౌర్భాగ్యురాల! ఇఁక నీమొగంబు జూడకూడదు. నాయెదుటనుండి లేచి పొమ్ముపొమ్ము నీవిచటనిలువవలదు (లేచితన్నబోవుచున్నాఁడు)

సుగు—(విచారముతో) హా! కళారత్నము! కళారత్నమా!

[నిష్క్రమించుచున్నది.]

చిత్ర—శ్యామకేతూ! నీవువిశేషంబుగ నీవిషయంబులో సుగుణమణికి సహకారివై యుంటివి నిన్నుమశిక్షింపవలయును. పెద్దవాఁడవని యూఱకుంటిని. (భార్యవైపుతిరిగి) సఖీ సుగుణమణి నిష్ఠురుపలుకులు పలయుఁగనియెన్ని యేనిప్రయత్నములను జేసితినిగానియవన్నియు వృథయయ్యె. వానితో మని కేమియుఁ గనిలేదు. మనముసంపాదించినవరునకిచ్చి పెండ్లిచేయుట నిశ్చయము. కావున వివాహసన్నాహంబు లాచరింపుము. శ్యామకేతూ! నీవును వివాహప్రయత్నములయందు శ్రద్ధవహించి కార్యమును నెరవేర్పుము. ఇఁకముందు ప్రయత్నములఁ జేయుదము. రండు పోదము.

[అందఱు నిష్క్రమించుచున్నారు.]

పుష్పగిరి—కళారత్నము గృహము.

(ఒకకాగితముతోఁ గళారత్నము ప్రవేశించుచున్నాఁడు.)

కళా—(అత్యంత పరితాపముతో) పోవుదునా? మానుదునా? ఏమి చేయుదును? ఎంతవరకు సంభవించినది. ఆహా చంద్రసేనుని వచనంబు లన్నియు నిజంబులాయెనే అయ్యో!

ఉ. నవ్వులకైనఁ జూప దొకనాఁడు పరాఙ్ముఖభావ మట్టి యా
జవ్వనిస్నేహ మిప్పుడు విషం బయి పోయెనె యేమిసేతు నిం

జెవ్వరిపజ్జఁ జేరుదు మఱెవ్వరు నా కిఁకఁ బ్రాణమిత్రు లిం
కెవ్విధిఁ గాంతు నావలపుటింతి నయో తమిదీర దైవమా!

(భూమిపై వ్రాలుచున్నాఁడు.)

(లేచి) అయ్యయ్యో! నాప్రియసఖీ! నాప్రేమపుంజమా! నామనోహారిణీ! నాకోరికలప్రోవా! నాబహిఃప్రాణమా! నాసుగుణమణీ! ఎంతస్వల్పకాలములో నాదృష్టికిఁ దూరంబయితివే. కన్నెలమిన్న నిష్టంబుసం జయిన మనకు నెడబాపు గలుగునని తలంచి యుండలేదుగదా. ఓసుందరాంగీ నీవు పరాధీనురాలవైతివా! ఆమాటదలంచికొనినమాత్రంబున శరీరంబు గంపించి ముచ్చెమటలు పోయుచున్నది. ఏమి! సుగుణమణిని మఱియొకఁడు వివాహమాడునా? నిజమేనా? ఈమాటలయం దేమయిన సత్యమున్నదా? సుగుణమణి నాసొమ్ము కాదా? (తనచేతిలోని కాగితమువంక జూచి) అయ్యో! ఏమి! ఇంత జ్ఞానహీనుఁడనైతిని. ఆమెయే స్వయముగ నీయుత్తరము నంపియుండఁగ నేను బొరపాటు పడుచుంటి నేమి! (ఉత్తరమును ముద్దుపెట్టుకొని) సుగుణమణి స్వహస్తలిఖితసల్లేఖ! ఆలకీ తాఁగి నాకండ్లఁ బడకున్నను నామె దివ్యహస్తములతో లిఖించిన యక్షరజాలంబు గలిగియున్న నీవైనను గంట్లఁబడి నామనోతాపంబు జల్లార్చితివిగాని మఱియొక విధంబుచే నాతాపంబు నుద్రేకింపజేసితివి గదా. అయినను నేను జేయవలసిన దేమియున్నది. ఓయుత్తరమా! నిన్ను జూచినమాత్రంబునఁ గన్నీరు మున్నీరై పాఱుచున్నది. అయ్యో! ఓకన్యారత్నమా! ఓసుగుణమణీ! నీవీయుత్తరమెందుకు వ్రాసితివి. వ్రాసితిపో హృదయశల్యంబులైన నాపూర్వపుసంగతులెందుకు వక్కాణించితివి. ఒక్కొక్క సంగతిఁ దలంచి చదివిన మాత్రంబున నొక్కొక్క ప్రాణము పయి కెగరిపోవుచున్నది.

అయినను పాఠములు వ్రాయినవికావు. ఎన్నిమారులుజదివిన
పోవునో ఇంకొకసారిజదివెదను. (ఉత్తరమునుదీయుచు గన్నీరు
విడుచుచున్నాఁడు) చదువుదునా? (చదువుచున్నాఁడు.)

"ఉ. జ్ఞానమనోజ్ఞమూర్తి గుణజాల విభూషణతేజ నాబహిః
[కన్నీరు విడుచుచున్నాఁడు.]
ప్రాణమ! మీకు వందనపరంపర లెలతియు నాచరించి స
న్మానముతోడ వ్రాసెడి ఘనం బగుజ్ఞంతి నొకంతు జాబు గ
ళ్యాణ మొసంగుగాతి సకలంకకృపానిధి మీకు నెప్పుడున్"

అయ్యో! ముద్దుగోమలి కళ్యాణము సంభవించునంతటి యదృష్టవం
తుఁడ నైతినేని చిన్న పెండ్లయాడుదును. ఈపరమదౌర్భాగ్యు
నకు నీవేలలభింతువు. [మరల నుత్తరమునుజదువుచున్నాఁడు.]

"మ. అతిసమ్మోదముతోడ నిద్దఱము విద్యాశాలకుం బోయి సం
తతిమున్నాటము లప్పగించి యొకనైనం దప్పు లేకుండ"

అయ్యో! నాయొడలు సీరిగుచున్నది. "
న్నతులంజాలగ నంది కాలమునుసంతోషంబునన్ బుచ్చు సం
గతి నెంతో తలపంగి మానసము వగ్గ జింతచేఁగుందెడిన్"

అందులకు సందియమేమి. అహా! [నిట్టూర్పుపుచ్చుచు మరలఁ
జదువుచున్నాఁడు.]

సీ. "చిఱుతప్రాయమునాఁడు చెలఁగుచు మనమొక్క
దినమందు మృదుపుష్పవనములోన
సుమజాలములఁ గోయుచును జాలసంతోష
మైనట్టి మాటల నాడికొనుచుఁ
గాలంబుఁ బ్రీతితో గడుపుచునున్నంతి
మీ రొక్కవృక్షంబు జేరి డాగి

నన్ను మోసము చేసినారు ["జ్ఞానహీనుఁడనుగనుక"] నేనంతట
మిగుల మానసమందు బొగులుచుండి

తే. గీ. మిమ్ము వెదకుచునుండ పాదమ్ములోన
ముల్లు విరిగెను నాకు నే ముందు కొక్క-
యడుగునైనను బెట్టలేనైతి నప్పు
డంత మీ రొందిన వనట కలవి కలదె.

[ఆకసమువంక జూచుచు నిలబడియున్నాఁడు.] (చదువుచు)

సీ. డాయంగ మీరున్నఁ బోయి యానల వారి
ముట్టెడు దాగుడుమూతలాట!
["ఆహా"] తడవైన చోమీకు బడలిక వాపంగ
విడిదొంగనైన స్తంభంబులాట [విశ్లేష్టుఁడై నిలుచున్నాఁడు.]
మీమీఁద కీఁక వచ్చునేమో యని తలంచి
యఃుని౹ు నూదు పచ్చాకులాట! [అయ్యయో]
పరులకు లేకుండఁ బొరిగొని మీపైనె
బలిమిమై విన రెడు బంతులాట!

తే. గీ. వీని దలఁపంగ గటగటా మేను వడఁకు
వరదలై పారుగన్నుల బాష్పజలము
లట్టి సౌఖ్యంబు గడ తేరి యిట్టివంత
సంభవించెను మన కింక సదయహృదయ.

అన్నన్నా! ఎంతటికష్టంబు ప్రాప్తించెను. [మరల జదువుచు]

చ. "ఫలితముగాక యుండఁ బ్రనవంబును బిన్నటనాడె కోసి న
ట్టుల మనస్నేహ మిప్పుడు కడున్ త్వరితంబుగఁద్రెంపివేయఁగా
వలసె, నహా యిఁకేమి టిటువంటిపను ల్మరి బుట్టునంచు నే
గలనయినన్ దలంచి యెఱుఁగన్ గుణసాగర మిత్రశేఖరా."

నేనుమాత్రము దలంచియుంటినా? మనదురదృష్ట మిటుల సంభవించినది. [మరలఁ జదువుచున్నాఁడు.[

మ. "అకటా! యేమనివార్తియుదాన, నీక నన్యాయంబుగావించిన
న్నొక యజ్ఞానుని కీయ నాపితరు లుద్యోగించియున్నారు మీ
రిఁక నేదైన నుపాయమ్ముఁ దలఁచి న న్నీదుఃఖవారాసినుం
డి కృపం గట్టున జేర్పరే దయనిరూక్షం జూపరే ప్రోవరే."

ఏమిచేయుదును నాకిప్పుడేమియుఁ దోఁచకున్నది. నే నాయూరు పోవుట న్యాయమగునా? పోయిమాత్రమేమిచేయఁగలను చిత్రకేతుఁడును నాతనిభార్యయు నీవిషయంబునగట్టిపట్టుపట్టియున్న పుడు నేనేమయినచేయఁగలుగుదునా? అదియునుగాక నేనీసమయంబున నాయూరుపోయిన నన్ను వారందఱునిర్లక్ష్యభావముతోఁ జూతురు. అప్పుడు నాయుద్యమ మెంతమాత్రంబును నెరవేర నేరదు. ఏవిధమున నాసుగుణమణిని సంపాదించుట. హా! దైవమా! దీనజనపరిపాలనశీలా! పిన్ననాటనుండియు నాహృదయంబుననొక్కరీతిని నిల్పిన నాకన్యామణినాకులభించుటసున్న యేనా? [విశేషపరితాపంబుతో] ఓసుగుణమణీ! సుగుణంబుల కుప్పవగు నీవు నాకులభించి సుఖంబిచ్చెదవనినమ్మియుంటినిగాని యిట్టివియోగము సంభవించునని తలంచియుండలేదు. నీవులేని బ్రతుకువలన లాభ మేమి? అహా!

చ. మనము గలింగియుండిన సమాదరణంబునఁ జెంతఁ జేరి వం
తను మరపింతు వీవు ప్రమదం బగుమాటల నాడుచుండి, నా
తను విఁకఁ గాచ పాత్రరహితంబగు దీపముగాదె నీవు చెం
తను వసియింపకున్న నిఁకఁ దాళఁ దరంబె వియోగ మోచెలీ!

[గుండెలు బాదుకొనుచు నిష్క్రమించుచున్నాఁడు.]

సుగుణమణి.

చతుర్థాంకము.

అరణ్యసీను.

[సుగుణమణి ప్రవేశించుచున్నది.]

సుగు.—సీ. వినిపింపఁ గదరె యోవిహగోత్తములార!
పుష్పగిరికిమీరుపోవువారె
కరుణతోఁ జెప్పరే హరిణపోతములార!
పుష్పగిరికిమీరుపోవువారె
ముదముతో నెఱిఁగింపఁ గదరె మేఘములార!
పుష్పగిరికిమీరుపోవువారె
వచియింపరే చేరి వాయుడింభములార!
పుష్పగిరికిమీరుపోవువారె
ఆ. వె. ప్రేమతోడఁ జెప్పరే సుగంధములార!
పుష్పగిరికిమీరు పోవువారె
సరవిఁ జెప్పఁ గలరె సాంధ్యరాగములార!
పుష్పగిరికిమీరు పోవువారె.

(కన్నీరువిడచుచు) నాతండ్రియిట్లువిడచి యూరులు పల్లెలుప్రయాణముచేసి విశేషకష్టంబులపాలయితుదకీవిపినభూమికే తెంచితిని. ఇచ్చటనుండి యీదుష్ట మృగోరగంబులఁ బారినుండి తప్పించుకొనిపోయి పుష్పగిరిలోన నామనోనాథునిఁ గనుఁగొనవలయును. పుష్పగిరి యింక నెంతదూరమున్నదో యింక నెన్నిదినంబులు ప్రయాణము చేయవలయునో చెప్పువా రిచ్చటఁ గాన

రాకున్నారు. ఈయరణ్యమధ్యంబున మనుష్యసంచారముండదు గదా! అపయిన సాంధ్యసమయ మయినది. ఈసమయంబున నిచ్చట కెవ్వ రేతెంతురు? ఈరాత్రి నే నెచ్చటఁగడుపుదును? ఇఁకఁ గొంచెముదూర మేగిన నూరేదయిన గోచర బగునేమో (పరికించిచూచి) చూచినకొలఁది యరణ్యామే కనఁబడుచున్నది గాని మఱియొకటిలేదు. ఓక శారత్నమా! మీరిచ్చటికేగుదెంచి యీసమయంబున నాకష్టంబు నివారింపరాదా? మిమ్ములఁజూడఁ గష్టంబు లనేకంబులు పడి మీయొద్ద కేతెంచుచున్న నన్నీసమయంబున రక్షింపరా? అయ్యో! ఏమి నాకీవెట్టి (ముఖము వంచి విచారము నభినయించుచు) ఈఘోరారణ్యమందునఁ గశారత్నమునచ్చు టక్కుటే! అయ్యో! ఈకాననంబునుండి వెడలి యా నామనోహరాంగునిఁ గలసికొన గలుగుదునా? (ఆలోచించుచు నూరకొని యున్నది.)

[విజయసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

విజ—(నలుదిక్కులను బరికించి)

శా. ఈయుగ్రాటవి కేగుదెంచి తిఁక నా కేత్రోవయుఁ గానరా
దాయాసంబు శమించుకొందు నిట వృక్షాసీకముం జేరి.

[ఒకచోట వృక్షసముదాయంబులనీడ కేగి కూర్చుండుచున్నాఁడు.]

సుగు—ఓక్రూరమృగసంతానంబులారా! ఓవిహంగసమూహంబులారా! ఓదుష్టజననికాయంబులారా! న న్నీకాంతారసీమనుండి తప్పించి నామనోహరునియొద్దఁ జేర్పుఁడు. (త్రోవ వెదకుచున్నటులభినయించుచున్నది.)

విజ—యాహా!

యేమీ! యొకమోహనాంగి మృదువాక్యంబు ల్వీనన్వచ్చె నా
చాయం బోయెద నీక్షణంబున సమస్తంబు న్వినన్ గోరుచున్

[లేచుచున్నాఁడు.]

సుగు—ఎచ్చటఁ జూచినను దిన్నని మార్గము గనఁబడకున్నది. ఏమా
ర్గంబును బట్టి పోయిన నెటుపోవునో ఆహా!ఏమి!ఎంతచిక్కులోఁ
బడితిని. [విచారము నభినయించుచున్నది.]

విజ—ఎవరో కన్యామణి యార్తప్రలాపంబులు చేయుచుఁ దోవకై
యరయుచున్నది. నేను స్వయంబుగఁబోయి యామెను గలసి
కొందును [ధ్వని వినినవైపునకుఁ బోయి] ఎవ రీకన్యకామణి?
పరియాణాయాసంబుచే వేసటఁ బొంది వసివాడియున్నది.

చ. వెలవెలబారియున్న పరితిబింబపటంబును బోలి సత్కాళా
విలసవమింత లేక కనుపించెడు నీశరుణీలలామ

[బాగుగనామెను విలోకించి] యీ

కలికిముఖంబు నెచ్చటనోగాని కనుంగొనినట్టు లుండె నె
క్కుడఁగనుగొంటినో యిఁకను జ్ఞాపకమించుక లేదుచూడఁగన్

ఆమె ముఖావలోకనంబు చేసినతోడనే నాకొక విధమయినభ్రాతృ
వాత్సల్య మంకురించినది. ఈమె యెవ్వారో కనుఁగొనియీామె
వృత్తాంతమంతయు నేనుపూర్వికగఁ దెలిసికొందును. (చేరంజని)

ఉ. ఎందులదాన వీవు, పతియెవ్వఁడు, నీదుసుహృజ్జనంబు లెం
దెందు వసించుచుందురు వహింపఁగరానివిచార మొందుచున్
మందను దప్పి కానలభ్రమన్ విహరించెడు మేకరీతి నీ
విందుఁ జరింపనేల? వచియింపు సమస్తము వేగముగ్మలీ!

సుగు—(ఊరకొనియున్నది.)

విజ—సోదరీమణీ! ఉత్తరమీయక యూరకుంటివేమి? సోదరభావముంచి
నేనడిగినప్రశ్నల కుత్తరం బిమ్ము, నీకు సంభవించిన యాపద
యేమియును లేదు.

సుగు—ఆర్యా! మీరు భ్రాతృవాత్సల్యముతో నన్నంతగాఁ బలవంత
పెట్టుచుంటిరిగాన వినుండు చెప్పెద. నేను శ్రీనగరవాసియగు
చిత్రకేతునికొమార్తెను.

విజ — (ఆశ్చర్యముతో) ఏమి నీవు చిత్రకేతునికొమార్తెవా? ఆతనికిని నాకును బరిచయముగలదు. నాపేరు విజయసేనుఁడు. నిన్ను జూచినట్టులు జ్ఞాపక ముండెనుగాని యెక్కడఁ జూచితినో మాత్రము దెలియకున్నది నీవు చిత్రకేతుని కొమార్తెవా అమ్మా!

ఉ. ఓరమణీలలామ సుగుణోజ్జ్వల న్యాయకళాకలాపభ
వ్యోరుచరిత్ర యార్యవినుతోన్నతసాధువచఃప్రభావ యి
బ్భూరివనాంతరంబునఁ బ్రమోదము దక్క చరించుటేల శం
పారుచిరాంగి సత్యవతి భద్రమగుం దెలియంగఁ జెప్పుమా

సుగు—ఉ. ఓకరుణావతంస సుగుణోజ్జ్వలభూషణ! యేమిచెప్ప న
న్నీకరణిన్ దయారసవిహీనపరుండయి నాదుతండ్రి బల్
శోకములోన ముంచె, నిఁకఁ జూడఁగ నాకిట దిక్కుగాన ర
య్యో! కరుణించివేగ మొకయొద్దునఁ జేర్పఁగదయ్య మ్రొక్కెదన్

విజ—ఏమి! నీతండ్రి నిన్నిదుఃఖవార్ధిలో ముంచెనా? కారణంబేమి?

సుగు—(కన్నీరు విడుచుచున్నది.)

విజ—ఏడవకు. సోదరీ ఏడవకు.

సుగు—ఆర్యా! నాహృదయంబు గళారత్నమనుబాలునిమీఁద లగ్నమయి యాతని వివాహంబు చేసికొనఁగోరుచుండెను.

విజయ—గళారత్నమును నే నెఱుఁగుదును. తరువాత తరువాత.

సుగు—ఇట్టులుండ నాతలిదండ్రు లిద్దఱును నడ్డమువచ్చి నాయిష్టంబు నెరవేర్పక మఱియొకని వివాహముసేయ నిశ్చయించిరి.

విజ—తరువాత

సుగు—ఆబాలునియందెంతమాత్రంబును నామనంబు పోయినదికాదు అందుచే నాతని వివాహమాడనని చెప్పితి అటుపయిని తల్లిదండ్రు లిద్దఱును నన్ను విశేషముగా బలవంతపెట్టిరి కాని నేనందుల కియ్యకొనలేదు. అంత నాజనకుండు.

చ. కనదురు విస్ఫులింగములు గన్నులరాల మహోగ్రుఁడై నిశా
తనిబిడసాయకంబులవిధంబునఁ గ్రూరములైన పల్కులన్
మనము దలంకఁ జేసి యవమాన మొనర్చిన నట్టియుగ్రతో
పనుకడ నుండలేక యిటువచ్చితి దైవమె నాకుఁ దోడుగాన్.

విజ—అయ్యో! ఏమిది? కళారత్నమునకు చెందుచే వివాహము సేయు
రాదు?

సుగు—వారికిఁ గులశీలసౌందర్యసంపదరయం దీతఁ డీఁడు కాఁడఁట!

విజ— ఏమి యీయాశ్చర్యము! అతఁడత్యంత విద్యావంతుఁడే, అతని
పాటిటి గౌరవము వీరి కెవ్వరికిని లేదు. నిజంబు నాలోచించినచో
అయ్యో చిత్రకేతుఁ డెంత వెఱ్ఱిపని జేసెను. సుగుణమణీ! నీవును
నిందులో వేగిరపాటు జెందితివని నాయభిప్రాయము.

ఉ. తాలిమిఁ జేసి కష్టసముదాయము నోర్చి మనంబునందు నీ
చేలతనంబు మాని, పరభీతి తొరంగ విశేషధైర్యముల్
దాలిచి కార్యసాధన మొనర్చినఁగాని విచార మీగతిన్
జాలఁగఁ బొందుచుండిన ఘనం బగుకోరిక లందవచ్చునే!

గనుక నీవింకను నోరుపుజంది మీతండ్రి నీప్రక్కకు మరల్పవలసినది.
అట్లుచేయక యాతనికిఁ గోపమువచ్చినంత మాత్రంబున నిట్టు
లడవులపాలయిపోవుట నీకు న్యాయముకాదు కాని యిపుడు
నీ వీలాగున నెచ్చటికిఁ బోయెదవు?

సుగు—నామనోహరాంగుఁడైన కళారత్నమును గలసికొనఁ బుష్పగిరి
కేతుంచుచున్నదాన.

విజ—ఆహా! ఏమి, నీసాహసము. నీప్రియుని గలసికొనుటకుఁబుష్పగిరికిఁ
బోయెదవా? కాని కన్యామణీ

చ. ఘనతరశోకభారమునఁ గన్నులు బాష్పజలంబు లూర. నా
ననమ్మున విన్నబొటాదవ, నైజమనోజ్ఞశరీర మెండలన్

గనలఁగ క్షుత్పిపాసల వికావికలై నిలువెల్ల డస్సి, యి
ట్లనుచితరీతి గారడవులందుఁ జరింపఁగ నీకుఁ జెల్లునే?

సుగు.—ఆర్యా! దుఃఖాకులచిత్తనయి సంతోష మనువది యావంతయు నెరుంగక, విశేషమైన యలజడిఁ బొందుచున్నపుడు సమ్మోద భావం బెట్లు గనఁబడును?

విజ.—చ. ఇదియొక ఘోరమైన వనమిక్కడ క్రూరమృగాదిసంతతుల్
మెదలుచు నుండు గావున నిమేషము నచ్చట నిల్వరాదు పో
వుద మెట కేని యీవిపినభూమిఁ జరించుటలింక మాని యో
సదమల సౌభనాంగి యటు సల్పిన భద్రిమగు న్నిజంబుగన్

[ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.]

రంగము ౨.

శ్రీనగరము:—శ్యామకేతుని మందిరము

[శ్యామకేతుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

శ్యామ—[తనజేబులోని సుగుణమణిపటమును దీసి విచారముతో]

సీ. ఆలోచనాన్వితంబై యలరువిశాల
ఫాలమా యిది సుగుణాలవాల
మనకళారత్నమందున దృష్టి నిల్పిన
నేత్రంబులా యివి నిర్మలాంగి
జలిబిలిపాటముద్దులుగుల్కఁ బాడెడు
మృదుకంఠమా యిది సదయహృదయ
ముదముతోఁ జదువంగఁ బుస్తకంబులఁ బట్టు
హస్తంబులా యివి యమలచరిత

తే. గీ. వీనిఁ గనుఁగొనఁ బటమందె కాని, నీదు
దివ్యదేహంబునందు, సంతృప్తితోడఁ

జూచుభాగ్యంబునకు నేను నోచలేదె?
యిదియె కడసారియా చూడ నింక మనకు?

(కనుల నీరు విడచుచున్నాఁడు.)

అయ్యో! చెల్లెలా! నీ వరణ్యంబుల పాలయితివని విజయసేనునివలన వినినప్పటినుండియు హృదయంబు తల్లడిల్లుచున్నది. నీవుబయలు దేరి పోవునప్పుడు నాతోనైన జెప్పినదానవు కావుగదా! నాకణు మాత్రమైనఁ దెలిపియుండిన నీతో నేనును వత్తునుగదా! నీవు పుష్పగిరి చేరఁ గలుగుదువా? ఈయరణ్యమధ్యంబున నేక్రూర మృగంబుల వాతఁ బడుదువో! ఏదుష్టజనపీడకుఁ బాలగుదువో! ఆహా! ఎంతటికష్టము సంభవించెను. మనతల్లిదండ్రు లెంత క్రూరాత్ములయిరి. వారితోఁ బ్రేమమునఁ గష్టంబులు సంభవించునని చెప్పినను వినియున్నవారు కారు. ఇప్పుడీదురవస్థవిని వార లెట్టు ప్రాణంబులతో నిలిచియుండిరో! అయ్యో! చెల్లెలా! నిమీఁది కూర్మి వదలుకొనవలయునా? (నిట్టూర్పు పుచ్చుచు)

సీ. అతిప్రేమ నేతెంచి యన్నాయనుచు నన్నుఁ
జేరరాఁ బిలచెడువార లెవరు?
చదువుచు నేదైన సందేహములఁ దీర్చ
మంచును దరిఁ జేరి యడుగు నెవరు?
సాంధ్యకాలమునందు చల్లగాలికిఁ బోవఁ
బ్రేమతో రమ్మని పిలుచు నెవరు?
వీనుదోయికిఁ జాల విందొనర్పఁగ ముద్దు
పాటల హాయిగాఁ బాడు నెవరు?

తే. గీ. కంది హృదయంబు పరితాప మొందునపుడు
మంచి యుపదేశముల వచియించు నెవరు?

అయ్యయో! ముద్దుచెల్లెలా! యరసిచూడ
నిన్ని సౌఖ్యంబు లేక నాకు నున్న యేన?

[కన్నీరు విడచుచు]

ఆహా! ఎంత దురదృష్ట వంతుఁడను. చెల్లెలా యని యింక నెవరిఁబిల తును ఓసుగుణమణీ! నీవు తిరిగి నాకండ్లఁ బడుదువా? ఈశరీరం బుతో నిన్నుఁ జూడఁ గలుగుదునా? నీ వీశ్రీనగరంబున కేతెం తువా అయ్యో! (నిట్టూర్పు పుచ్చుచున్నాఁడు.) ఓ తల్లి దండ్రులారా! మీ రెంత కఠినాత్ములైరి? మీ రాసుగుణమణి యూహల నెందుచేనెరవేర్పరాదు? మీ కేమిహానిసంభవించును ఆమె యిష్టప్రకారము జరిగించినను నామెసుఖంబుగజీవించును ఇప్పు డామె యీపమయినఁ గండ్లకుఁ బడకుండ పోయినదికదా? (ఆమెపటమును మరలఁ జూచుచు) అయ్యో! చెల్లెలా! ఈదివ్య రూపంబును మరలఁ జూచుటెట్లు? చిన్నతనమునుండియువిశేష స్నేహంబున మెలఁగుచు నొక్కహృదయంబుతో నుండియున్న మనమిప్పు డెడబాయవలసివచ్చెనుగదా! ఏ నేమి సేయుదును? (గుండెలు బాదుకొనుచున్నాఁడు) నీవుఁ గళారత్నంబును వివాహమాడి సుఖంబు ననుభవించుచుండ నేత్రపర్వముగఁ జూడఁ దలంచుకొని యుంటి. అదియంతయుఁ గడతేరెగదా! నిన్నప్పుడప్పుడు నాయింటికిఁ దీసికొనివచ్చి ముద్దు ముచ్చటలు జరుపఁ దలంచియుంటిని. అదియుఁ గూడ నడఁగి పోయెను గదా! నీవు నాముద్దు చెల్లెలవని యెంచి యెన్నియో విధంబుల నిన్నాదరింప యత్నించితిని. అవియన్నియు నిష్ఫలంబులాయెనే. ఆహా! (ఆలోచించుచు) తండ్రీ!

ఉ. కూరిమిఁగన్నకూఁతు, నయశోవిదురాలి, వనాంతరంబులన్
జేరఁగ జితకేతుఁడు వినిందితుఁడై యిటు పంపినాఁ డహా

క్రూరమనస్కుఁ డీతఁడు ప్రకోపనుఁ డంచు జనంబు లాడి నిౘ
వారక నిందసేతురని భావమునైన నెఱుంగ నక్కటా!
ఇప్పుడు నే నేమిచేయుదును? చెల్లెలా! దైవానుగ్రహంబున నీవుఁ గళారత్నంబును గలసికొనిన నీకష్టములు సఫలీకృతములౌను. లేనిచో నిన్నుగురించి యేమని యాలోచించుకొనవలయునో తెలియకున్నది. (పరితాపమునొందుచు) అయ్యో! ఎంతచింతించినను గార్యమేమి? (నిష్క్రమించుచున్నాఁడు)

రంగము—జయపుర బాహ్యసీమ.

[కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

కళా—(నడచుచు) ఈయూరి కేతెంచితినిగదా. ఇఁక రేపటిదినంబున బాగయోడనెక్కి శ్రీనగరంబునకుఁ బోయెదను అచ్చట నేమి జరుగునో చూచెదనుగాక. సుగుణమణి నెట్టులయినగలసివివాహ మాడవలయును. అప్పుడుగదా నా ప్రయత్నము లన్నియుసఫలీకృతములౌను (నడచుచున్నాఁడు.)

[సుగుణమణి ప్రవేశించుచున్నది.]

సుగు—(నడచుచు) అరణ్యప్రదేశములు, నూరులు, పల్లెలు, దాటి యీపట్టణంబు కేతెంచితిని ఇచ్చటనుండి పుష్పగిరికిఁ బోవలయును. ఇఁక నెన్నిదినంబులు ప్రయాణమై యుండునో (ముందునకు జూపు నిగిడించి) ఎవ రాముందు నడచువారు? (పరికించి చూచి) కళారత్నమువలెనే నడుచున్నాఁడు (ఆలోచించి కళారత్నమేనా—అతఁ డిచ్చట కేతెంచుటకు గారణంబేమి? (మరలదృష్టినిగిడించి) నిజంబుగఁ గళారత్నమువలెనే కనుపించుచున్నాఁడు. ఎంతమాత్రమును భేదంబులేదు. ఏమి?యీయాశ్చర్యము, నా కాతనియందు మనంబంతయునిశ్చలంబుగ నాటికొని

యుండుటచే నితఁడు నైనను నాతనివలె నేకనిపించుచుండెను. నాకింకొం
చెము వేగంబుగఁ బోయి యాతని గలసికొని చూచెదను. (వేగ
ముగ నడచుచు) ఏమి నాహృదయము తటతటఁ గొట్టుకొనుచున్నది
(చేరువకుఁ బోయి) కళారత్నమువలెనే యన్ని విధంబులఁ గను
పించుచున్నాఁడు. ముఖము మాత్రము గనుపించి యుండలేదు
అయ్యది విస్పష్టంబుగ గనుపించినచో నన్ని సందేహములు దీరును.
(ఇంక గొంచెము వేగముగ నడచుచు) సందేహము లేదు. కళా
రత్నమే. (సత్వరంబుగఁ బోయి కౌగిలించుకొనుచున్నది.)

[ఇద్దఱును మూర్ఛపోవుచున్నారు.]

[చంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చంద్ర. (నడచుచు ఆలోచించుచు) ఈసారి పోవుచుంటినిగదా. ఏమ
గునో చూచెదను గాక! కళారత్న మొంతిమాత్రమును మా
సంబంధమున కొడఁబడఁడని తోఁచుచున్నది. క్రిందటిసారి పోయి
మాటాడినప్పుడే యాతని మానసంబు గనిపెట్టితిని. అతనికా
సుగుణమణియందు విశేషప్రేమాతిరేకంబున్నట్టును మరియొక
రిని పెండ్లియాడనట్టును స్పష్టపడినది. మాపినతండ్రిగారి ప్రో
త్సాహమువలన నేను పుష్పగిరికి పోవుచుంటిని గాని నామనః
పూర్వకంబుగ మా చెల్లెల నాతఁ డంగీకరించునని తోఁచదు.
(పరికించి యబ్బురపాటుతో) వీరెవ్వరు? ఎవరో మూర్ఛాక్రాంతు
లయిన సతీపతులవలెఁ గాన్పించుచున్నారు. (బాగుగఁ బరిశీ
లించి) ఆహా! వీరలు మఱెవ్వరునుగారు. సుగుణమణియు కళా
రత్నమును. వీరలిచ్చటికేతీరున వచ్చిరి? ఇందులకుఁ గారణమేమై
యుండును? ఆహా! వీరిప్రేమాతిరేకము! వీరిస్థితినిబట్టి చూడ
నాకస్మికముగ నీస్థలంబునఁ గలిసికొనినట్టు లగుపడుచున్నది.

సీ. సంసారనౌకఁ బెన్ పారభ్యమునఁ ద్రోయ
గాఁ బచరించు చుక్కనిజంత్ర
మిార్ష్యాది శత్రురాజేంద్రుల జళిపించు
తేజితసంజ్ఞికాదీప్తరాజి
మైహికాద్యఖిలసౌఖ్యంబు నందంగ
జీవయాత్రకుఁ ద్రోవఁ జేయుచుక్క
పత్నీపతులు తొట్రుపాటులు లేకుండ
నింపుగా నిలఁబడు నిరుసుకఱ్ఱ

తే. గీ. దలఁప నన్యోన్యరాగంబు, దాని గలిగి
సంతతంబును సంతోషసరసిఁ దేలు
చున్న దాంపత్యసౌఖ్యంబు లెన్నఁదరమె?
యహహా! భూలోక స్వర్గమయ్యదియ కాదె?

ఆహా! ఇట్టియన్యోన్యానురాగంబు గలిగినవీరికిఁ బెండ్లి సేయకుండుట చిత్రకేతున కెంతయు లోపంబు, మఱియును మాచెల్లెలను వివాహమాడుమని మేము గళారత్నమును గోరుటయు నను చితంబు. ఎట్లునాకళారత్నమును నీసంగతి యడుగుట? అయ్యో! వీరి యన్యోన్యప్రేమాతిరేకంబుఁ జూడ నాకత్యాశ్చర్యంబు గావించుచున్నది. నే నీసమయంబున నిచ్చట నుండుట యుచితంబు గాదు. కనుక పోయి యావలికథ కనుగొనియెదను.

[నిష్క్రమించుచున్నాఁడు.]

[ఇద్దఱును మూర్ఛదేరుచున్నారు.]

కళా — ఆశ్చర్యము నభినయించుచుఁ దనలో ఏమి! యీయాశ్చర్యము!

[సుగుణమణి ముఖంబు పరికించి చూచి ముద్దుపెట్టుకొని]

చ. సుగుణమణీవధూటి! పరిశుద్ధచరిత్రి మనోహరాంగి యో
షాగనులమిన్న యేమిటిది? చోద్యము దైవకృపన్ మహాత్ముగా

జగితళుకొందు కొరిమ్మెరఁగు జిత్రముస్ గనుపించియుంటి వి
ట్లగుననియెన్నడున్ దలఁపనైతి మనంబునఁ బ్రేమపుంజమా!
(బిగ్గఁగౌఁగిలించుచున్నాఁడు.)

సుగు—ప్రియమిత్రమా! నేనును నిట్లు లసంభవించుననియెన్నఁడనుకొని యుండలేదు. దైవవశంబున మిమ్ముల నిచ్చటఁ గనుఁగొంటి.

చ. వినుఁ డిఁక నాచరిత్రప్రియమిత్రమ! శ్రీనగరంబులోన నా
జనకునితోడమీఁకొరకుఁ జాలవివాద మొనర్ప నాతఁడున్
గనలి విశేషకోపమున నన్ దనప్రోలననుండి త్రోయ మి
మ్మును గనఁగోరి యిట్టులఁ బ్రమోదముతోడఁ జరించివచ్చితిన్.

కళా—(ఆశ్చర్యముతో)సుగుణమణీ! ఏవిధంబుననీవుప్రయాణంబుసేసి యూరుపల్లెలు దాటి పుష్పగిరిఁ జేర నేతెంచితివి? నీసాహసౌదార్యంబులు మిగుల శ్లాఘాపాత్రంబులుగా నున్నవి.

చ. అమలచరిత్ర! నీవు దయ నంపిన నుత్తర మందగానె చా
ల మది విచార మొంది యిటులన్ నినుశ్రీనగరంబులోనఁ జూ
త ననుచు నెంచి రేపె ప్రమదంబున నోడను నెక్కవచ్చితిన్
దమకముమీఁద నీవిచట దైవకృపన్ గనుపించితంతటన్.

నచ్చెలీ! శ్రీనగరంబునకువచ్చునుద్దేశమెగాని నిన్నటగనుంగొని నా కోరిక లీడేర్పగలనో లేదో నమ్మియుండలేదు! ప్రియసఖీ!

సీ. ప్రదావనములోని పల్కులే మన కింక
భరతవాక్యములంచు నరసికొంటి
నిను నాడు చూచుటల్ మనచూడ్కులకు నింకఁ
బొలిమేర యనుచు నే దెలిసికొంటి
మరి నిన్ను బాయుటల్ మనస్నేహమున కింకఁ
దీకుదల యని బోధించుకొంటి
మొన్నటియుత్తరంబు మనబాముల కింకఁ
దుదిచీటి యని సరి దూఁచికొంటి

తే. గీ. సహాహా! సుగుణమణీ! మన కట్లుగాక
దైవ మింకొకపరి కృపఁ దలఁచినాఁడు
కలరె నను బోలు ధన్యులు దలఁప నవని
నేమి చెప్పుదు నాభాగ్య మిప్పు డబల!

సుగు— మీభాగ్యమున కేమి, నాభాగ్యము పండినది కాననాంతరంబులు దాటి. పట్టణంబులు దాటి మిమ్ములనిచటనే కనుగొన్న నాయదృష్టమేమని చెప్పనగును.

కళా— ఇంకఁ బట్టణ మరమైలు దూరములోనున్నది. అచటికిఁబోయి యొకధర్మసత్రంబున విడిసి రేపటిదినంబున నెమనము సుఖంబుగఁ బుష్పగిరిగి పోవుదము. (ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము— ధర్మసత్రము.

[ఇద్దఱు బ్రాహ్మణులు ప్రవేశించుచున్నారు.]

ప్రథమ — మనమింకఁ బుష్పగిరికిఁ బోవు ప్రయత్నమును జేయవలెను గదా! ఇంకను నీవిట్టులనే యుంటివి.

ద్వితీయ— ఏమి చేయుమనెదవు? పొగయోడ ప్రయాణము నాకు మిగుల నాయాసము చేసినది. ఇచ్చటనుండి పుష్పగిరికి పోయి యచట మనకార్యంబు నెరవేర్చుకొని మరల నోడనెక్కి ప్రయాణము సేయవలయును. ఎటు సేయుదునో నాకుఁ దోఁచకున్నది.

ప్రథమ— నీవిట్లాయాసపడు టేల? కష్టపడినఁగాని ద్రవ్యము రాదుగదా! సమయము వచ్చినప్పుడే కష్టపడవలయును లెమ్ము నీ యాయాసము నింక కొద్దిదినంబులవరకుఁ గట్టిపెట్టుము. పిమ్మట నీవు తిరిగి సుఖంతువుగాని.

ద్వితీయ— ఏమి సుఖముఁ బొందుదునో గాని యిప్పుడు మాత్రము నాకీ ప్రయాణము విషతుల్యంబుగ నున్నది. ద్రవ్యమున కాశించి

సుగు—భూసురులార! నా ప్రియుండైన గళారత్నము పట్టణంబులోనికిఁ బోయియుండెను. ఇప్పుడే యేతెంచును. పిమ్మట నన్ని కార్యంబులును జక్కఁబడును.

ద్వితీయ—(కోపముతో) మాకదేమియుఁ బనికిరాదు రమ్ము లెమ్ము ఆలస్యము చేసిన నచ్చట బొగియోడ మించిపోవును. కనుక నిన్ను తక్షణంబు దీసికొనిపోవలయును.

[ఆమెను లాగఁబోవుచున్నాఁడు.]

సుగు—(విచారముతో)

చ. వినుఁడొకవిన్నపంబు పృథివీసురులార! దయాళులార! స
ద్వినయధునీధులార! సమధీకృతన్యాయవిచారులార! న
న్మనమున నాదుదుస్థితి సమగ్రముగాఁ దలపోసి చూచి నా
జనకునితోడ మీరయిన సర్వమునుం దయచేసి చెప్పరే.

(పాదములమీఁదఁ బడుచున్నది.)

ప్రథమ—అమ్మా! సుగుణమణి లెమ్ము లెమ్ము నీ విట్లు చేయుట యుచితంబుగాదు.

ద్వితీయ—(కోపముతో) నీ దీనాలాపంబులకు మా మనంబులు కరఁగునవి కావు. నీతండ్రి యాజ్ఞప్రకారము నిన్ని తక్షణంబున గొంపోయి పొగయోడలోఁ బడవైచెదము ఇంకీయంశములో దయదలంచువారము గాము.

సుగు—(కన్నీరు విడుచుచు) ధాత్రీసురోత్తములార నన్నందు చేమరలఁ గష్టంబులలో ముంచెదరు? నేను దైవకృపవలన నా ప్రాణనాథునిఁ గలసికొంటిని. ఇంక నామనోరథం బీడేరినది. నా తల్లిదండ్రులకును నాకును సరి, ఇఁక వారితో నేమియు సంబంధము లేదు. నా మనోహరుని గలసి సకలసౌఖ్యంబుల నుండెద. కనుక మీరు నాయందు దయారసప్రపూర్ణమానసులై నన్ను విడుతురుగాక.

ద్వితీయ— ఏమి నిన్ను విడచుట; అట్టిమాటస్వప్నంబులోనైన దలంప కుము. నిన్నుఁదీసికొనిపోయి నీతండ్రియెదుటనిలిపితీరవలయును. అప్పుడుగదా చూతువుగాని మాప్రతిజ్ఞ.

సుగు— అయ్యో! (నిట్టూర్పుపుచ్చుచు) విప్రవరేణ్యులారా! నన్నీనిమిషంబున నింత బాధపెట్టి నాప్రియనుండి యెడబాసి తీసికొని పోయిన నేమిలాభంబు సంభవించును? నాప్రియుఁడువచ్చువేళ యయినది. ఇంకఁ గొంచెముసేపు తాళుఁడు.

ద్వితీయ— అవేమియు నిచ్చటఁ బనికిరావు; నిన్నుఁ దక్షణంబున దీసికొని పోవలయును (ప్రథమునివైపుతిరిగి) మనము చూచినకొలఁది యిట్టులనే యుండును. కనుక నీమెను దీసికొనిపోయి బండిలో నెక్కించుచుందము రమ్ము. (ఇద్దఱునునట్లు జేయుటకు యత్నకృతులై యున్నారు.)

సుగు— (విశేషపరితాపంబుతో) ఓబ్రాహ్మణులారా! కొంచెము తాళుఁడు, ఓకళారత్నమా! ఈ సమయంబున నేఁ బట్టణంబులోనికిఁ బోవలసి వచ్చెనా? అయ్యో! నన్నీదురవస్థనుండి తప్పించువా రెవ్వరు? వీరెంతచెప్పినను వినకున్నవారు. నన్నీసమయంబునఁ బట్టి పోగ యోడలో నైవను ద్యుక్తులైయున్నారు. ఓదైవమా! నీకైనను నాయందు గరుణ లేకున్నదా! ఇన్ని కష్టంబులు బడినను నన్ను గాచి నాప్రియునితోఁ గలపితివిగదా. ఇఁక నీవిషయంబులో, గూడ నాకు నీవెందుచే నడ్డపడరాదు. అయ్యో!

ద్వితీయ— చూచెదవేమి? రమ్ము. ఈమెను దీసికొనిపోయెదము,

(ఇద్దఱును సుగుణమ్మనిదగ్గరకుఁబోవుచున్నారు.)

సుగు— అయ్యో! విప్రవర్యులారా! మీరిట్టుల చేయుట న్యాయమేనా? ఇఁకఁ గొంచెము సేపు దాళరాదా?

ద్వితీయ — ఇఁకఁ దాఁచినఁ గార్యము లేదు(ప్రథమునితో)రమ్ము చూచెద
వేమి (సుగుణమణిని బట్టి బోవుచున్నారు.)

సుగు — అయ్యో! మీ రెంత చెప్పినను వినరుగదా! ఏమి చేయుదును?
ఆఁగుడు; ఒకనిమిష మాగుఁడు.

(గోడమీఁద నేదియో వ్రాయుచున్నది.)

ద్వితీయ — చాలును ఇఁక చాలును వ్రాయుట కేమి లే. తరువాత శ్రీనగ
రంబునకుఁ బోయి వ్రాసికొనవచ్చును.

ప్రథమ — తాళుము తాళుము. అదేమిటియో పూర్తిగా వ్రాయనిమ్ము
ఇఁక మన మెట్టులైనను దీసికొనిపోవ యత్నించుచుండి నిశ్చ
యము చేసికొంటిమి గదా.

ద్వితీయ — అవును. అచటఁ బొగయోడ ఇంచిపోవుచున్నది సుగుణమణీ!
నీ వాలస్యము సేయకుము రమ్ము. (ఆమెను లాగుచున్నాఁడు.)

సుగు — మీరింకొకనిమిషంబు యిచట నాగి యుండలేరా?

ద్వితీయ — (ప్రథమునితో)ఇఁక మనము చూచినఁ గార్యము లేదు. తీసి
కొనిపోదము రమ్ము. (ఇద్దఱును నామెను దీసికొనిపోవుచున్నారు.)

[కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

కళా — (సుగుణమణిని గానక యాశ్చర్యముతో)ఏమి యీవింత? సుగుణ
మణి కానరాకున్నది. ఎక్కడికిపోయియుండును? (ఆలోచించుచు)
ఏమియిది మిగుల నాశ్చర్యముగా నున్నది (నలుదిక్కులను బరి
కించుచున్నాఁడు.) అన్నా! వింతగా నున్న దే? (ఒకగోడవైపు
చూచి) ఇక్కడ నేదియో వ్రాసియున్నది. ఏమిటిది? ఇదివరకు
లేదు, (చేరంజని తనలో జదువుకొని) అయ్యో (నేలవ్రాలుచు
బరితాపముతో) అయ్యో! సుగుణమణీ! ఎంత పని సంభవించినది!

చ. ప్రవిమలగాత్రి ముద్దుఁటతివా శిశుహస్తములోని వస్తువుం
ప్లవగము వచ్చి యెత్తుకొని పారువిధంబుగ నయ్యో! నిన్ను వి

ప్రవరులు నేఁగుదెంచికడుబల్మినిదోఁచుకొనిపోయిరే మహా
జవమున నిన్ను దెచ్చియిఁక సంతస మొందుట సంభవించునే?
ఏమి నాకన్నులను నేనునమ్మలేకున్నాను. నేనాగోడమీఁదవ్రాతను నిజంబుగఁ జదివితినా? అది సుగుణమణి లిఖియించినదేనా? నాకింకొకసారి చూచినఁగానినమ్మకముపుట్టకున్నది ఇంకొకసారి చదివెదను [లేచిచదువుచున్నాఁడు.]

ఉ. ఓసుగుణావతంస! పురుషోత్తమ! శ్రీనగరంబునుండి ధా
త్రీనుసు తేగుదెంచి సముదీర్ణత నాజనకాజ్ఞయుంచు న
న్నీసునఁబట్టి యెంతవచియించిన నామొరలాలకింపక
యయ్యో! పరవిక్రియుండపాగయోడకు దోకొనిపోయిరిప్పుడే.

ఆహా! ఇప్పుడు నిజంబుగ నమ్మనగుచు. అమితప్రయాసమున కోర్చి దుష్టమృగసంకులంబులయిన నడవులదాటి నన్నుగలియ నతి ప్రేమంబున నేతెంచిన నీకోసుగుణమణీ! మరలనెంతటికష్టము సంభవించెను! మనమిద్దఱముగలసికొంటిమిగదాయనియత్యంత సంతోషితాంతరంగుడనై యున్న నాకిప్పుడీబ్రతుకేమిసౌఖ్యంబు

ఉ. ఓలలితాంగి!నిర్మలగుణోజ్వల! భూరిదయాప్రపూర్ణ నీ
తోడిదెలోకమంచుఁ బరితోషముఁ బొందుచునుండనయ్యయో
చాలయుపద్రవం బిటులసంభవమయ్యె, నికేమి సేతు, నో
లాలితదివ్యమూర్తి! యబలా! మనకింక ఋణంబు సెల్లెనా?

[కన్నీరువిడచుచున్నాఁడు.]

ఇఁక నిన్నుఁగలసికొనుటెట్లు?ఇప్పుడుపోయికలసికొందుమనినఁ బాగ యోడ యీరేవును నవ్వుడేవదలిపోయెను. ఇంకొకవారముదినములు వేచియుండినఁగాని శ్రీనగరంబు వైపు పోవునోడ రానేరదు. ఆయోడనెక్కి ప్రయాణముచేసికొనగరంబుచకుఁబోవుటకు సుమారు మూడు దినంబులుపట్టును. అప్పుడుపోయి సుగుణమణిని గలసికొనవలయును. ఆహా! ఏమి యింత యదృష్టవంతుఁడనా? నాకిఁక సుగుణమణికంట్లబడునా? నిన్నటిదినంబుననె న

సుగుణమణిని బుష్పగిరికిఁ దీసికొనిపోవ నైతిని. అంతర్జ్ఞానముండిన నన్నియు బాగుండును; నే నేమి చేయుదును? శ్రీనగరంబునుండి బ్రాహ్మణులీదినంబున కేగుదెంచి యామెను దీసికొనిపోవుదురని యెట్లు తెలిసికొందును? ఇంతటి దురవస్థ మరల సంభవించునని యెన్నడనుకొనలేదు. సుగుణమణినిఁ గలసికొంటినేగాన నిఁక యామెను నెడబాయుదునని యెంచియుండలేదు. అహా! సుగుణమణీ! నీవైనను నీతండ్రి నిన్నుఁ గొనిపోవ బ్రాహ్మణులఁ బంపుచుండెనని చెప్పి యుంటివి కావుగదా! ఏమి ఇంత వెఱ్ఱినైనాను. ఆమె కా సంగతి యెట్లు దెలియును? ముద్దుగోమలీ; మనోహారిణీ! నేటితో మన స్నేహంబు సరియేనా! [దుఃఖించుచు] నిన్ను బాసి నే నీ ప్రపంచంబునఁ బ్రాణములతో జీవింపఁగలనా? అది యేటి మాట [ఆలోచించుచు] నా మనోహారిణిఁ జూచు నుపాయ మేమి? ఎంత యాలోచించినను గనపడకున్నది నేనును వారము దినంబు లయిన పిమ్మట వచ్చునోడ నెక్కి శ్రీనగరంబునకుఁ బోయిన నేమగునో! ఇది యొక్క యుపాయము గాన్పించుచున్నది. శ్రీనగరంబునకుఁ బోయిన సుగుణమణి నాకన్నులకుఁ గనుపించునా? కనుపించినం గార్య మేమి? ఒకవేళ యీకొద్ది కాలములో నే వివాహమాచరింతురేమో! అహా [గుండెలు బాదుకొనుచు] సుగుణమణి మఱియొకనిఁ బెండ్లియాడునా? ఏమి? ఎంతటి వింత సంభవించెను ఓ పరాత్పర! మాకెంతటి యాపత్తు పెట్టితివి! మా కోరికలీడేర్పక పోతివిగదా! మా యిద్దఱి మానసంబులును నన్యోన్య ప్రేమానుబంధముచేతఁ గట్టిగఁ గట్టబడి విడిపోకున్నవి అయ్యో! అయ్యో! సుగుణమణీ!

మ. రమణీరత్నముల మానసంబు నలలారం జేయుచున్ సర్వకా
లములందున్ మఱితోడు నీడవయి యుల్లాసంబు గల్పించుచున్
గమనీయాకృతి నేత్రపద్మముల కానందంబు గావించు వం
సుమబృందం బందితిగాని యిట్లు లగునంచున్ జూడనేనైతిగా.

[గుండెలు బాదుకొనుచు నిష్క్రమించుచున్నాఁడు.]

సుగుణమణి.

పంచమాంకము.

రంగము—శ్రీనగరంబులోనివీధి.

[ఇద్దఱుస్త్రీలు చేరియొకప్రక్కనుండి ప్రవేశించుచున్నారు,]

[తెరలోఁగలకలధ్వని]

ప్రథమ — ఓసీ! నీవెచ్చట కేగుచుంటివి?

ద్వితీయ — ఇంటికి బోవుచుంటిని.

ప్రథమ — ఉత్సవము చూడఁబోవుదమురా.

ద్వితీయ — ఉత్సవ మేమిటి?

ప్రథమ — నీ వింకను పెరటిదారినేయుంటివా? ఉత్సవ మేమియో నీకు తెలియదా?

ద్వితీయ — నాకు తెలియదు.

ప్రథమ — చిత్రకేతునికొమార్తెయైన సుగుణమణికి రేపటిదినంబున వివాహము.

ద్వితీయ — అలాగునా? కళారత్నమునకే యిచ్చెదరా?

ప్రథమ — ఎంత వెఱ్ఱిదానవు; కళారత్నమునకిచ్చి పెండ్లి సేతురా?

ద్వితీయ — సరే రేపు పెండ్లి యయినయెడల నిప్పుడుత్సవ మేమి?

ప్రథమ — పెండ్లివార లేతెంచిరి. వారుత్సవముతో నూరిలోఁ బ్రవేశించుచున్నారు. (తెరలో మరల కలకలధ్వని) అదిగో! వింటివా మంగళ వాద్యనాదములు!

ద్వితీయ — నీవాయుత్సవమును జూడఁ బోయెదవా?

ప్రథమ — అవును రమ్ము త్వరితంబుగఁ బోవుదము. మన మాలస్యము చేసిన వారప్పుడే వీధిలోఁ బ్రవేశింతురు.

శ్రీద్ధవహించియుంటిరా వినుండు. ఇదిగో యింకొక్క క్షణంబేము
సేపటికి నేను బయలుదేరి యూరచివరకుఁ బోయి యక్కడ
నున్న చెరువులోఁ బ్రాణములఁ ద్యజింప నిశ్చయించుకొంటిని.
ఇఁక మిమ్ములఁ గలసికొని పెండ్లియాడు భాగ్యము నాకు లేదు.
ఇదిగో పోవుచుంటిని. [పోవుటకభినయించుచున్నది] ఓకళా
రత్నమా! ఇంక నీతోడఁ గొన్ని మాటలు చెప్పవలసి యున్నది.
వానిఁ జెప్పినతరువాతఁ బోయి నాప్రయత్నముల నెరవేర్తును
చ. మరవుఁడు నన్ను మీరు పలుమారు స్మరింపకుఁడు సత్యనామముం
గరమనురక్తిఁ జెందిన మదంబు మరల్పుఁడి మాను డీవెతల్
స్థిరమతి జందిరి నేనుఁడు వచించినచొప్పునఁ బెండ్లియాడి, స
త్వరముగ సౌఖ్యసంపదల బాగుగ నంది నసింపుఁడా మెతోన్.
ఆమె మీకుఁ దగినదియయినను గాకున్నను బెండ్లియాడుఁడు. అంతి
కంటె మీకు సౌఖ్యదాయకమైన సంబంధము నాకు వేరొకటిఁ
గనపడలేదు. ఆరోగ్యశ్రీమా! ఆమెను పెండ్లి యామెవలన సౌఖ్యం
బులననుభవింపుఁడు. ఒకవేళ నేదైనను లోపము లున్న యెడల
నోర్పు వహింపుఁడు.
ఉ. చిన్నతనంబుచేత నెటు చేసిన నోర్చి సహించుకొండు మీ
కన్న మరెవ్వ రాప్తులు సుఖప్రదులామెకుఁ గాన లోపముల్
మున్నఁ జేసి యన్నియుఁ గ్రమంబుగ నేర్పిన దిద్ది తీర్చి యా
కన్నియ నేలుకొండు సమగౌరవమిచ్చి కరంబుఁ బ్రేమతోన్.
ఇఁక జెప్పవలసిన దేమున్నది? అన్నియుఁ జెప్పితిని. ఓప్రియసోదరా!
శ్యామకేతువిన్నడబాసి పోవలసినదినంబులు సంభవించినవి.
ఇఁక మరల నిన్నుజూచుట యెన్నడును లేదు. చిన్నతనంబు
నుండియు నాయందత్యంతప్రేమ వహించి నావివాహోద్యమ
ములయందుఁ దగి నన్ని ప్రయత్నములఁ జేసిన నీకు వందనంబు.

లాచరించుచుంటిని. సోదరభావంబుతోఁ జేకొనుము నీజీవితకాలములో నొక్కమారైనను గళారత్నముతో స్నేహంబు మానకుము. మనకట్టియమూల్యధనంబు వేరొకటిదొరుకదు. అతని స్నేహంబు నీకన్నివిధంబుల మేలొనఁగూర్చును. ఓతలిదండ్రులార! పసితనంబునుండియు నన్ననేకవిధంబులఁ గాచి రక్షించిన మీపొందు నేటితో సరియని చెప్పుటకెంతయు విచారమగ్నురాల నగుచుంటిని. మిమ్ములనెడఁబాయుటమిగులసంతాపభాజనంబయిన కార్యమే కాని ప్రస్తుతము నదియే నాకు సంతోషజనకమైనది. ఓతల్లి! తొమ్మిదినెలలు మోసి నన్ను బెంచి పెద్దదానినిగఁజేసిన నీవు నామరణవార్త వినినతోడ నెంత పరితపించుదువోగదా! అన్నా (కన్నీరువిడుచుచున్నది) ఓతండ్రీ! నాసకలసౌఖ్యంబుల కమితధనంబు వ్యయపరచి విద్యచెప్పించి జ్ఞానాభివృద్ధిగాంచిన నీవు నాచావు వినినంతట నెంతచింతించెదవోగదా! అహా! (కన్నీరువిడుచుచున్నది.) ఓయనుంగుసోదరా! నీవుగూడ నెంతవిచారంబుఁ బొందుదువో తెలియకున్నది. అయ్యో! (కన్నీరువిడుచుచున్నది.) ఏమి యిట్టినారక్తబంధువుల నందఱిని విడచి యీయకాలమృత్యువు వాతబడవలసివచ్చెను గదా! అన్నన్నా! వీరిని బాయు టెట్లు? ఓహో! నాప్రాణముల త్యజింతునా? మానుదునా? (ఆలోచించుచు) ఇఁక నాకుఁ గళారత్నము సంభవించుమార్గమేమియును గానరాకున్నది. కళారత్నముతో నివసింపని బ్రతు కేమిబ్రతుకు! అతని నెడబాసి యీ ధరాతలంబున జీవించుటకంటె ప్రాణములఁ ద్యజించుటయే యుక్తకార్యము సుగుణసాంద్రీ! విద్యాభోజ! ఓకళారత్నమా! నేటితో మనకింక సరియేనా! అన్నన్నా! (కన్నీరుతో నేలవ్రాలుచున్నది.) (లేచియొకటోపిపైపుచూచి దానినితెచ్చి) అత్యంత

ప్రయాసముతో నిన్నుఁ దయారుచేయుటకుఁ గావలసిన సాధన సామగ్రులన్నియు సంపాదించి యొక మాసముదినంబులకు బూర్తిచేసితిని.

ఉ. అంచిత చిత్రకల్పనల నందముగాఁ బనిబూని నిన్ను గా
వించి మదీయనాథునకుఁ బ్రేమమెయిన్ బహుమానమీయఁగా
నెంచితి నోకుశీలయి! యిపుడేమి యొనర్చెద నక్కటక్కటా!
వంచనఁబొందినాను సెలవా యిక ముద్దుకుశీలయి చెప్పుమా.

[ముద్దుపెట్టుకొని కన్నీరు విడచుచు దాని నెప్పటిచోటఁ బెట్టుచున్నది.]

[ఒకవీణియనుజూచి] ఓవీణియ! ఇఁకనాకు నీమృదుగీతంబులు విను భాగ్యము దొరకదుగదా! ఏమిసేయుదును? ఎంతదురదృష్టవంతురాల నయితిని. అహా!

ఉ. వీనుల కింపొనర్పఁగ నవీనము లౌ మృదుగీతి రాజముల్
మానితభంగి నేర్చి యకలంకమనస్కుని నామనోహరున్
బూని ప్రమోదవారధిని ముంపఁదలంచితి; నేమిసేతునో
వీణియ! నేటితోడ మన వేడ్క లింక ధ్వంసంబుఁ జేరెనా!

[వీణియఁగొంచెము వాయించి యచటనుండి పోవుచున్నది.]

(ఒక పుస్తకంబును బట్టికొని) అహా! ఏమి నేటితో చదువుకొను నదృష్టము పోయినదా? అన్నన్నా ఏమిసేయుదును. విద్యను బోలిన వస్తువు ప్రపంచకమునందు మఱియొకటి లేదుగద.
[పుస్తకమువైపు చూచుచు]

ఉ. తేనెలుసోనలై దొరగు దీయనిమాటలు, నర్థకల్పనల్
మానితశైలియున్ లసదలంకరణంబు రసానుభావముల్
బూనినపుస్తకంబ! నిను మున్నని వేడుకతో ముగించి సు
జ్ఞానము బొందితయ్యొ! కడసారియొ గ్రంథము ముట్టితి, నాకిఁకన్
[కన్నీరు విడుచుచు పుస్తకమునుంచుచున్నది.

[ఆచెంతనున్న కళారత్నము పటంబును చూచి తీసి] అయ్యయో!

[మూర్ఛిలి నేలఁ గూలుచున్నది.]

[లేచి పటంబునుజూచి] ఓప్రియస్నేహితుఁడా! నిన్ను పటంబుననైన జూచుటనిఁక సంభవింపదుగదా! ఎంత దురదృష్టవంతురాలనో గాని నిన్ను వివాహమాడుభాగ్యము సంభవించినది కాదు.

చ. కలకల నవ్వుచుండి, తెలిగన్నులఁ బ్రక్కను జూచుచుండి మం
జులతరహస్తమందుఁ బరిశోభితగ్రంథ మొకండు పట్టి, యు
జ్వలముఖకాంతి గల్గి కడుసంతస మొల్కెడు నామనోహరున్
బడసిన ముద్దుచిత్రపటమా! సరియా మన కింక నేటితో.

(ఏడ్చుచున్నది.)

ఈపటంబును నాతోడనే తీసికొనిపోయెదను (దృష్టినిగిడించి) ఇపు డెంతరాత్రియయినదో నేనిచటనే యాలస్యముచేయుచుంటిని. అయ్యో! నామరణంబుసంగతి మఱచిపోయితినా? త్వరగఁ బోయినంగాని లేనిచో నంపతికిం దెలియును. అప్పుడు ప్రమాదము పుట్టును. కావున నే నింక నిచ్చట నాలస్యము సేయఁ జనదు. (ఏదియో ఆలకించుచున్నటుల నభినయించుచు) అంతటను నిశ్శబ్దముగానేయున్నది. ఇదియేమనకునుంచినసమయము. పోయెదనా?

సీ. సెల వొసంగదరె రాచిత్రపటములార
జీవములను బాయఁ బోవుదాన

[వానిని ముద్దుగొనుచున్నది.]

సెల వొసంగదరె యోసలిలయంత్రములార
జీవములను బాయఁ బోవుదాన

[నీటిని ద్రాగుచున్నది.]

సెల వొసంగెదరె నాచిన్నపాత్రములార
జీవములను బాయఁ బోవుదాన
[ఒకపుస్తకము దీసి మనస్సులోఁ జదువును.]
సెల వొసంగెదరె యోలలితభూజములార
జీవములను బాయఁ బోవుదాన
[పూవుల చెట్లను గాఁగిలించుకొనుచున్నది.]
ఆ. వె. శయ్యలార! సెల వొసంగెదరె నాకు
జీవములను బాయఁ బోవుదాన
[పాన్పుపైఁ బండుకొని లేచుచున్నది.] ఓకళారత్నమా!
శీఘ్రముగనుమీరు సెల వొసంగెదరె నా
జీవములను బాయఁ బోవుదాన.
[నిష్క్రమించుచున్నది.]

రంగము—తటాకతీరము.

[ఒకకత్తిని చేతిలోధరించి కళారత్నము ప్రవేశించుచున్నాఁడు.]

కళా—[అత్యంతవిషాదముతో]

ఉ. చేరెడు నేత్రముల్, దళుకుఁజెక్కులు, నిద్దవుముద్దుమోము, వి
స్తారము వీను లింపలరు సందెడుకొప్పు, మెరుంగుమోవి, శృం
గారరసప్రధాన సుగుణాయము, గల్గిన నిన్నుఁ జూడ నే
తీరున సంభవించును సతీమణి, సద్గుణసాంద్ర నెచ్చెలీ!

అయ్యో! [నిట్టూర్పుపుచ్చుచు గన్నీరువిడుచుచున్నాఁడు.] ఎంతకష్ట
పడినను గార్యము లేకపోయినది. ఏమిసేయుదును? నాశక్తివంచన
లేకుండఁ దగినన్ని ప్రయత్నములఁ జేసితిని. జయపురంబునుండి
ఓసుగుణమణీ! నిన్ను విప్రులుతీసికొని వచ్చినతరువాత వారము
దినంబు లచ్చటవేచియుండి యప్పుడచ్చటకే తెంచెదునో దనెక్కి
యాశ్రీనగరంబునకుఁ బ్రయాణము నేసి సాయంతనమున దరికి

యూరున కేతెంచితిని అయ్యో! ఏతెంచినఁగార్యమేమి? అచ్చటనే నాకొకరు—ఆహా! ఎంతదురదృష్టవంతుఁడను రేపటియుదయంబున నీకు వివాహమని చెప్పియుండిరి. అయ్యో! [నేలను వ్రాలుచున్నాఁడు. లేచి] ఇఁక నీవునాకులభించుటదుర్లభంబని యెంచిప్రాణత్యాగము చేయుయత్నించియీశ్రీనగరబాహ్యసీమనున్న నీతటాకంబుదరి కేతెంచితిని. కోమలాంగీ రేపటిదినంబున నీవింకొకని పాణిగ్రహంబు సేసికొందువా? హా! దైవమా! ఆ సుగుణమణికి నన్నింతటిలో విరోధముసేసితివి. ఆమె కెంతటిలో దూరమయిపోతిని? ఆమెను వదలి యీభూతలంబున జీవించిన ప్రయోజనమేమి? ఇఁక నామె నాకులభించుట దుస్తరంబనియే నిశ్చయించుకొనవలసి యున్నది. ఓసుందరీమణీ! నీవాభర్తను జేకొని సకలసౌఖ్యంబుల ననుభవింతువా అనుభవింపుము. నీవు సుఖించుటకంటె నాకు వేరొండుచింత లేదు. నేనిందులో నబద్ధమాడితిని. ఆభర్తతో నీమె సౌఖ్యముల ననుభవించునా? వట్టి మాట. ఆమెకు మిక్కిలి కష్టమే కాని మరియొకటి కాదు. అయినను గార్యము మించినది. సుఖమయినను గష్టమయినను నోకన్యామణీ! ఇఁక నీవాతని కనుబద్ధురాలవై యుండవలయును. కావున

ఉ. ఇంపుగ సౌఖ్య మిచ్చి తనియింపు సతంబును బ్రాణనాథుఁజూ
పింపుము నమ్రభావము వివేకముతోడ నటింపు మింక సే
వింపుము న్యాయమార్గమును వీడక, యాతని కింపొనర్పఁ, గా
వింపుము కార్యపద్ధతులఁ బ్రీతిమెయిన్ జరియింపు మెప్పుడున్

[కన్నీరు విడుచుచున్నాఁడు.]

ఓసుగుణమణీ! నీసౌఖ్యం బింక నాకు లభింపకపోవుట సరియేకదా, నిన్నుజూచుటకైన వీలు సంభవించినది కాదు. అహా! ఏమిసేయుదును? నీవివాహసమయంబున నాకొక్కసారికనఁబడరాదా? నిన్నుఁ

జూచునిమిత్త మింతవర కేతెంచితిని ఇక నాపతుని నిన్ను గాంచుటెట్లు? నీవెచ్చటనో యంతఃపురసీమలలో హాయిగా నిప్పుడు నిద్రించుచుంటివి గదా! నిన్నీ సమయంబున గలసికొను టెట్లు? అయ్యో! [నిట్టూర్పుపుచుచు] ఓసుగుణమణీ ఒప్రాణసఖి

సీ. పెండ్లి గాకుంటచే బెనగి నీచెక్కుల

ననుచితం బనుచు ముద్దాడనైతి

మారుడాంచు నటంచు భయమంది మిక్కిలి

యింపుగా నిను గౌగిలింపనైతి

మర్యాదగాదంచు మరి నెంచి నీదివ్య

గాత్రంబుఁ గండ్లారఁ గాంచనైతి

పలుమారు పల్కుటల్ భావ్యంబు గాదంచు

నోరార మాటాడ నేరనైతి

ఆ. వె. నకట! యెంత వెఱ్ఱినైతి నింకేమిటి

యోమనోహరాంగి యోమదియ

ప్రాణమా! వియోగవనధిలోఁ బడినాఁడ

విడుతుఁ బ్రాణములను వేగ నిచట.

ఓనామనోహారిణీ! నీకీదుర్వార్తవిన్నవించువారెవరు? నీవు నామరణవార్త విని యెంతసంతాపము నొందుదువోగదా! అయ్యో! మనకింక నేటితో సరియేనా? ఓచిత్రకేతు! నేనిదె ప్రాణములఁ ద్యజించుచున్నాఁడ, మీరు నాకుఁజిన్నతనంబునుండియు గావించినమేలున కిదిగో కృతజ్ఞతాపూర్వకవందనంబులు సేయుచుంటిని. ఓకళావతీ! నీకును నివియే వందనంబులు. ఓశ్యామకేతు! నాకనేకవిధంబులసహకారివై నాయున్నతస్థితిఁగోరుచు భ్రాతృవాత్సల్యమును జూపిననీకు మనఃపూర్వకనమస్కారము లాచరించుచున్నాను. ఓనాప్రియసఖి! ఓప్రేమపుంజమా! ఓవల

పుంటింతీ! నీకు ననేక వందనంబులాచరించుచున్నాను. [ఒకచేతి రుమాలు దీయుచు] నీవు ప్రేమతో నొసంగిన చేతిరుమాలును ప్రాణపదంబుగ దాచియుంటిని. ఇంతకుం దప్ప నీనానుజ్ఞాప నార్థము మరియొకటి నాయొద్ద లేదు.

[చేతిరుమాలువైపు చూచుచు]

సీ. ఘర్మాంబువులు వాపఁగాఁజేయు నాముద్దు
టలివపు పవన మగుదు కాదె?
వనకేళి నీరాడ వ్యాపంగ నాచిన్ని
ముగుదకుఁ జిరుగొంగు కగుదు కాదె?
తోరంపుఁ గన్నీరు దుడువంగ నాంటపిః
ప్రాణంబునకుఁ జెలి వగుదు కాదె?
ఒకనాఁడు నెడబాయ కుండంగ నామనో
హారికిఁ గనుచరి వగుదు కాదె?

తే. గీ. చేతిరుమ్మాల! నీవు నిర్జీవ మయ్యుఁ
జాలయుపచారముల జేయఁ జాలినావు
జీవ ముండిన నాకంటె నెంత యొంతొ
ధన్యురాలవు నినుఁబోలు లేవు లేవు?

[రుమాలును ముద్దుపెట్టుకొని కంట్లనద్దుకొని మెడకుఁజుట్టుకొనివిషాదముతో] అహా! రాత్రివిశేషమయినట్టు లున్నది. [కత్తినితీసి] ఓసుగుణమణీ! సుగుణమణీ! సుగుణమణీ! ఇదె పోవుచున్నాఁడ.

[సుగుణమణి ప్రవేశించుచున్నది.]

సుగు—ఏమి యిచ్చట నేదియో శబ్దము వినవచ్చుచున్నది. అయ్యో! మనప్రయత్నము సఫలీకృతముగాకపోవునా యేమి? [ఏదియో వినుచున్నటుల నభియయించుచున్నది.

కళా—ఉ. మించినప్రేమ నిద్దఱము చిన్నతనంబుననుండి యొక్కటై
కాంచితి మెల్ల సౌఖ్యములఁ గావున నిప్పుడు నామెఁబాసి జీ

వించుట సూర్యకాంతి ప్రభవింపని దుర్దినమట్లు గానన
భ్యంచితలీల నిష్ఫలిదె ప్రాణములన్ ద్యజియింతు దైవమా!

(కత్తినెత్తి) అహా! సుగుణమణీ! [కంఠములోఁ బొడిచికొని ప్రాణ
ములవిడుచుచున్నాఁడు.]

సుగు—(చేరంజని) హా! కళారత్నమా! (మీఁదఁబడుచు) హా! కళా
రత్నమా! (కన్నీరువిడుచుచున్నది.)

సీ. సత్కాంతితోఁ గూడి సంతోషజనకమౌ
ముద్దుమోమౌ యిది పుణ్యచరిత!
అత్యంతభూతదయార్ద్రదృష్టుల నీను
నేత్రంబులౌ యివి నీతిసాంద్ర!
సద్వాక్యములఁబోవ సల్పఁ గల్గినయాస్య
రాజమౌ యిది భవ్యతేజరూప!
సత్కార్యముల నెన్నొ సల్పఁజాలిన దివ్య
హస్తంబులౌ యివి యమలహృదయ!

తే. గీ. నీవు పోయినవెన్కను మిత్రవర్య!
బ్రతుకు లెల్లను మరి దుఃఖభాజనంబు
గాన వచ్చుచుంటిని యిదే నేనుగూడఁ
జేరఁదీయుఁడు నన్నతిశీఘ్రముగను.

[కళారత్నము చేతిలోని కత్తితోఁ బొడిచికొని ప్రాణములవిడుచును.]

[తెరవాలును.]

సమాప్తము.

శ్రీచింతామణిముద్రాక్షరశాల:—రాజమండ్రి